

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

No: KNL/3`78(D)/2026`2028

సంపుటి : 14 | సంచిక : 143 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 23-05-2026 | పేజీలు :12 | వెల :03/-


దంచికొట్టిన సన్‌రైజర్స్



## చాగంటి కోటేశ్వరరావు యుగ పురుషుడు

### -మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

గోమాత గొప్పతనం ప్రవచనాల ద్వారా తెలుసుకోవడం మన అదృష్టం: రాష్ట్ర మంత్రి టీజీ భరత్

కర్నూలులో ఘనంగా 'గోమాత వైభవం' ప్రవచన కార్యక్రమం.. పుస్తకావిష్కరణ. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు యుగ పురుషుడు అని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కొనియాడారు. కర్నూలు నగరంలోని సుంకేసుల రోడ్డులో గల సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల మైదానంలో గాయత్రి గోసేవ సమితి ఆధ్వర్యంలో 'గోమాత వైభవం' అనే అంశంపై చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తాతో కలిసి టీజీ వెంకటేష్, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.







ముందుగా వేదికపై గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చాగంటి కోటేశ్వరరావు రచించిన 'గో ప్రాధాన్యత.. గోసేవావశ్యకత' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకం యొక్క మొదటి ప్రతిని చాగంటి చేతుల మీదుగా మంత్రి టీజీ భరత్, టీజీ వెంకటేష్‌లు అందుకున్నారు. చాగంటి గారికి ధనార్జనపై ఆశ లేదు: టీజీ వెంకటేష్ ఈ సందర్భంగా మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ మాట్లాడుతూ.. చాగంటి కోటేశ్వరరావు లాంటి మహానుభావులు సమాజంలో ఉన్నందువల్లే మనమందరం బాగున్నామని అన్నారు."చాగంటి అనుకుంటే వందల కోట్లు సంపాదించవచ్చు, కానీ ఆయనకు డబ్బుపై ఎలాంటి ఆశ లేదు. తనకు తెలిసిన జ్ఞానాన్ని, ధర్మాన్ని ప్రజలకు పంచడమే ఆయన ధ్యేయం. అలాంటి గొప్ప వ్యక్తి చేతుల మీదుగా మా కుటుంబానికి సన్మానం జరగడం మా పూర్వజన్మ సుకృతం." టీజీ వెంకటేష్, మాజీ రాజ్యసభ సభ్యులు.

మిగతా 5 లో....

## వేదవతిని నిర్మించాలి



కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాల శాశ్వత కరువును పారదోలే వేదవతి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని సీపీఐ జాతీయ కార్యదర్శి రామక్రిష్ణ డిమాండ్ చేశారు.

కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాల శాశ్వత కరువును పారదోలే వేదవతి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని సీపీఐ జాతీయ కార్యదర్శి రామక్రిష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడలో జాతీయ కార్యవర్గసభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి జీ. ఈశ్వరయ్యలతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ వేదవతి ప్రాజెక్టు 8.25 సామర్థ్యంతో నిర్మిస్తే దాదాపు ఒక లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వడమే కాకుండా 160 గ్రామాలకు శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు.

## జగన్‌పై మంత్రి లోకేష్ ఫైర్

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కడప జిల్లా పర్యటనలో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ రాజకీయ శైలిని, ఆయన ప్రెస్ మీట్లలో మాట్లాడే విధానాన్ని తప్పుబడుతూ లోకేష్ చేసిన "బయట ముద్దులు.. లోపల గొడ్డలి పోటు" అనే వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.



## ఇక అంతటా పసిడి కాంతులే

కరువు ప్రాంతంలో జియో మైసూరు కంపెనీ ఎంతో ధైర్యం చేసి బంగారు నిక్షేపాలు వెలికితీసేందుకు ముందుకు రావడంతో ఇక దేశమంతా ఈ పసిడి కాంతుల వైపు చూస్తుందని రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.



బంగారు శుద్ధి కర్మాగారంలో సిబ్బందితో మంత్రి కొల్లు రవీంద్ర.

దేశం గర్వించేలా బంగారు నిక్షేపాల గనికరువు ప్రాంతంలో జియో మైసూరు కంపెనీ ఎంతో ధైర్యం చేసి బంగారు నిక్షేపాలు వెలికితీసేందుకు ముందుకు రావడంతో ఇక దేశమంతా ఈ పసిడి కాంతుల వైపు చూస్తుందని రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం మండలంలోని జొన్నగిరి, పగిడిరాయి గ్రామాల మధ్య వెలసిన జియో మైసూరు గోల్డ్ మైన్స్ కంపెనీని మంత్రి కొల్లు రవీంద్ర, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సందర్శించారు. ముందు కంపెనీ చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించడంతో పాటు నూతనంగా నిర్మించిన బంగారు శుద్ధి కర్మాగారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే బంగారు వెలికితీత ప్రాంతాల మ్యాప్‌ను పరిశీలించారు.

## ఏపీ అటవీ శాఖపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష

**అమరావతి: ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్ నెలలో నిర్వహించనున్న విత్తన బంతుల (సీడ్ బాల్స్) తయారీ కార్యక్రమంపై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో 2.5 కోట్ల విత్తన బంతులను పంపిణీ చేయాలని అధికారులను పవన్ ఆదేశించారు. వీటి తయారీ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని అన్నారు. అందుకు అన్ని వర్గాల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు.**



## నెలాఖరులోగా జనగణన పూర్తి

ఈ నెలాఖరులోగా జనగణన ప్రక్రియను వందశాతం పూర్తి చేయాలని, దీనిలో ఎలాంటి అలసత్వానికి తావుండకూడదని ఇన్‌చార్జి కలెక్టర్ సేతు మాధవన్ ఆదేశించారు. మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ సేతు మాధవన్. ఈనెలాఖరులోగా జనగణన ప్రక్రియను వందశాతం పూర్తి చేయాలని, దీనిలో ఎలాంటి అలసత్వానికి తావుండ కూడదని ఇన్‌చార్జి కలెక్టర్ సేతు మాధవన్ ఆదేశించారు .



శుక్రవారం తన చాంబర్‌లో ఆయా శాఖ అధికారులుతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్ణీత గడువులోగా జనగణనను ముగించడానికి అధికారులు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా క్షేత్రస్థాయి పరిశీలన సమయంలో తాళం వేసి ఉన్న ఇళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఆయా ఇళ్లను మరోసారి సందర్శించి అక్కడ నివశించే వారి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. తాత్కాలికంగా వలస వెళ్లిన వారిని కూడా గుర్తించి వివరాలను నమోదు చేయాలన్నారు. అలాగే విద్యా సంస్థలు, కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లు, అనాథ శరణాలయాలు, ఆశ్రమాలు తదితర చోట్లకు వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. ప్రతి ఇళ్లు, ప్రతి ఒక్క వ్యక్తి వివరాలను నమోదు చేయాలని అన్నారు. తాత్కాలికంగా వలస వెళ్లిన వారిని కూడా గుర్తించి వివరాలను నమోదు చేయాలన్నారు. అలాగే విద్యా సంస్థలు, కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లు, అనాథ తాత్కాలికంగా వలస వెళ్లిన వారిని కూడా గుర్తించి వివరాలను నమోదు చేయాలన్నారు. అలాగే విద్యా సంస్థలు, కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లు, అనాథ తాత్కాలికంగా వలస వెళ్లిన వారిని కూడా గుర్తించి వివరాలను నమోదు చేయాలన్నారు. అలాగే విద్యా సంస్థలు, కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లు, అనాథ ఈ సమావేశంలో డీఆర్వో చందక సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వీఎంఆర్‌డీఏ టెండర్లలో కిరికిరి

ఎన్‌టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్పుల్లో మౌలిక వసతుల కల్పన 'పనులు' తమకు కావలసిన వారికి దక్కేలా విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) అధికారులు నిబంధనలు రూపొందించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 'స్మార్ట్ టౌన్‌షిప్' పనులు తమకు కావలసిన వారికి దక్కేలా నిబంధనలుఎన్‌టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్పుల్లో మౌలిక వసతుల కల్పన 'పనులు' తమకు కావలసిన వారికి దక్కేలా విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) అధికారులు నిబంధనలు రూపొందించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గంగసాని అగ్రహారం-1, గంగసాని అగ్రహారం-2, రామవరంలలో వీఎంఆర్‌డీఏ స్మార్ట్ టౌన్‌షిప్‌లు అభివృద్ధి చేస్తున్న సంగతి తెలిసిందే. వాటిల్లో భూగర్భ మురుగునీటి పారుదల, మంచినీటి సరఫరా లైన్లు, సీసీ రహదారులు, బీటీ రోడ్లు, ప్రహరీ గోడల నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించింది.



## 'ఇస్కఫ్' జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) నంద్యాల జిల్లా ప్రథమ మహాసభను ఈనెల 24 (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించనున్నట్లు నిర్మాణ బాధ్యులు పి. మురళీధర్. ఎస్ రియాజ్ లు వెల్లడించారు. నంద్యాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇస్కఫ్ నంద్యాల జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగా శ్రీధర్ రావు, గౌరవ అతిథులుగా సి.పి.ఐ. జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి.వి. శివకుమార్, రాష్ట్ర కార్యదర్శి కె. వసంత బాబులు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1941లో మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి జాతీయ నాయకుల ఆధ్వర్యంలో 'ఫ్రెండ్స్ ఆఫ్ సోవియట్ యూనియన్' పేరుతో ప్రారంభమైన ఈ సంస్థకు 84 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉందన్నారు. ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న యుద్ధోన్మాదం, ఉగ్రవాదం, పర్యావరణ కాలుష్యం, మానవ హక్కుల ఉల్లంఘన, క్షీణిస్తున్న సాంస్కృతిక విలువలపై ప్రజలను చైతన్య పరచడమే ఇస్కఫ్ ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రపంచ శాంతి, స్నేహభావం కోసం పనిచేస్తున్న ఈ సంస్థ జిల్లా ప్రథమ మహాసభ ద్వారా ప్రస్తుత సామాజిక సమస్యలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని వివరించారు. ఈ మహాసభను విజయవంతం చేయడానికి నంద్యాల జిల్లాలోని మేధావులు, విద్యావంతులు, యువత, విద్యార్థులు, ప్రజానీకం అధిక సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

## ఇంటి స్థలాల అర్జీదారుల సమావేశం

**అనంతరం 23వ సచివాలయ అధికారి భారతి కి వినతి . సిపిఐ పట్టణ సమితి**





పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల పట్టణంలోని నూనెపల్లె ఏకలవ్య నగర్. మారుతీ నగర్, ఆచార్ల కాలనీ, ఏకలవ్య నగర్, ఇంటి స్థలాల అర్జీదారుల ముఖ్యుల సమావేశం నూనె పల్లె లో నిర్వహించడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు ఈ సమావేశంలో ఏపీ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి పి సుశీలమ్మ కాలనీ అర్జీదారుల లీడర్స్ సరోజమ్మ, రమాదేవి, సలీమా, సునీత, అనసూయ, సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు వేల సంఖ్యలో ఉన్నారు గతంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఇల్లు లేని వారిని ఎరిపై చేసి వారితో వ్యక్తిగత అర్జీలను ఎమ్మార్వో కార్యాలయం దగ్గర సచివాలయాల దగ్గర ఇప్పించడం జరిగింది. అదేవిధంగా నూనెపల్లె ఏకలవ్య నగర్, మారుతీ నగర్, ఏకలవ్య నగర్, ఆచార్య కాలనీ లో దాదాపు 800 కు పైగా అర్జీలు ఇప్పించడం జరిగింది. ఈరోజు ఈ నాలుగు ఏరియాల ప్రతినిధులతో 23వ వార్డు అధికారి భారతి ని కలిసి వీరి అప్లికేషన్ ఏమైనా అని అడగగా మేడం మాట్లాడుతూ ఇక్కడికి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి వారి సెల్లులకు మెసేజ్లు పంపడం జరిగింది. మిగతా ఇన్ఫర్మేషన్ కావాలంటే ఎమ్మార్వో కార్యాలయం దగ్గరికి వెళ్ళండి అని సమాధానం చెప్పడం జరిగింది. నంద్యాల పట్టణంలోని మిగతా వార్డులలో తిరిగి కార్యాలయం దగ్గరికి వెళ్లడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియాలోని అర్జీదారులు 60 మంది పాల్గొనడం జరిగింది .

# జనాభా గణనను వేగవంతంగా పూర్తి చేయాలి -సెన్సెస్ డైరెక్టర్ నివాస్

**నంద్యాల జిల్లాలో 83.26 శాతం జనాభా గణన పూర్తి : కలెక్టర్ రాజకుమారి.**

**వలస కార్మికులు, హాస్టల్ విద్యార్థుల వివరాల నమోదుపై ప్రత్యేక దృష్టి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



జిల్లాలో జనాభా గణన ప్రక్రియను వేగవంతంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని సెన్సెస్ డైరెక్టర్ నివాస్ అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి జనాభా గణన పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, డీఆర్ఓ రాముసాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం జనాభా సుమారు 21.36 లక్షలుగా నమోదవుతుండగా, ఇప్పటివరకు 83.26 శాతం గణన ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఎన్నికల అంచనాల ప్రకారం జిల్లా జనాభా సుమారు 19.13 లక్షలుగా ఉండగా, గ్రామ/వార్డు సచివాలయాల డేటా ప్రకారం అది 20 లక్షల వరకు ఉండే అవకాశముందని వివరించారు. పాణ్యం మండలంలో జనాభా గణనలో వ్యత్యాసాలు అధికంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మండల పరిధిలో రెండు ఇంజనీరింగ్ కళాశాలలు, ఒక మెడికల్ కళాశాలతో పాటు పలు ప్రైవేట్ విద్యాసంస్థలు ఉండటంతో ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు అక్కడ నివసిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యాసంస్థలు, హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు మరియు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారి వివరాలను సమగ్రంగా నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా, నంద్యాల పట్టణం బ్యాంకింగ్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్లకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందడంతో ఇతర రాష్ట్రాల నుంచి కూడా అనేక మంది విద్యార్థులు, అభ్యర్థులు ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. దీంతో కొంత సమాచారం ఇంకా నమోదు దశలో ఉన్నట్లు వెల్లడించారు. వలస కార్మికులు, చిన్నారులు, లేబర్ కాలనీలు, నిర్మాణ ప్రాంగణాల్లో నివసిస్తున్న కుటుంబాలు సాధారణ +హెూ పరిధిలోకి రాకపోయే అవకాశమున్నందున, అటువంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సెన్సెస్ డైరెక్టర్ సూచించారు. గుంటూరుఅమరావతి ప్రాంతాల్లో అమలు చేసిన విధానాలను ఆదర్శంగా తీసుకొని ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. అలాగే, లాక్ చేసి ఉన్న ఇళ్లను తిరిగి సందర్శించి వివరాలను సేకరించడంతో పాటు, ఎవరూ మిగిలిపోకుండా జనాభా గణన ప్రక్రియను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఈవీఎం గోదాముల డోర్ లాక్ సీళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న మాసపు తనిఖీల్లో భాగంగా నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డ్‌లో భద్రపరిచిన ఈవీఎంల గోదాములను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాముల డోర్ లాక్ సీళ్ల స్థితిని పరిశీలించిన కలెక్టర్, ఈవీఎంల భద్రతకు సంబంధించిన రక్షణ చర్యలు, భద్రతా ప్రమాణాలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా అమలవుతున్నాయా అనే అంశాలను సమగ్రంగా సమీక్షించారు. ఈవీఎంల భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొన్న కలెక్టర్, గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ లాగ్‌బుక్‌ను పరిశీలించి, విధుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ పనితీరును పరిశీలించిన కలెక్టర్, అగ్నిమాపక పరికరాల అందుబాటు మరియు వాటి పనితీరుపై సంబంధిత అధికారులను ఆరా తీశారు. డోర్ లాక్ సీళ్ల భద్రతా అంశాలను పరిశీలిస్తూ, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు నిరంతరం కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, తహసీల్దార్ సత్య శ్రీనివాసులు, ఎలక్షన్ డీటీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసుల నిరూపణతోనే బాధితులకు నిజమైన న్యాయం







**కోర్టు మానిటరింగ్ సెల్ అధికారులు మరియు నంద్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ .**

**నేరస్తులకు శిక్ష పడేలా కేసుల దర్యాప్తు చేపట్టాలి..**

**ప్రతిభ కనబరిచిన వారికి రివార్డులు... విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలు.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్ .

నంద్యాల జిల్లాఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నేడు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో కోర్టు మానిటరింగ్ సెల్ అధికారులు మరియు నంద్యాల సబ్ డివిజన్ పోలీసు అధికారులతో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు ఆద్వర్యంలో ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులు, సాక్ష్యాధారాల ప్రవేశం, మరియు నిందితులకు శిక్షలు పడేలా చేయడంలో కోర్టు కానిస్టేబుళ్ల పాత్రపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ, బాధితులకు న్యాయం జరగాలన్నా, సమాజంలో నేరాల శాతం తగ్గాలన్నా కోర్టులలో కేసుల నిరూపణ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. "పోలీస్ శాఖ ఎంత కష్టపడి దర్యాప్తు చేసినప్పటికీ... కోర్టులో సరైన సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టి, కేసును నిరూపించి, నిందితులకు శిక్ష పడినప్పుడే బాధితులకు నిజమైన న్యాయం జరుగుతుంది. ఆ మహత్తర బాధ్యత కోర్టు కానిస్టేబుళ్లపైనే ఉంది."అన్నారు. ముఖ్యమైన ఆదేశాలు: పోలీస్ అధికారులు ప్రతి కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. సాక్షులను సమయానికి కోర్టులో ప్రవేశపెట్టడం, ప్రభుత్వ లాయర్లతో (ఏ పి పి) సమన్వయం చేసుకోవడంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలి.కోర్టులో కేసుల గురించిన సమాచారం ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులు తెలుసుకొని కోర్టు కానిస్టేబుల్ లను నిరంతరం గైడ్ చేస్తూ ఉండాలన్నారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, నిందితులకు శిక్షలు పడేలా నిజాయితీగా కృషి చేసిన కోర్టు కానిస్టేబుళ్లను గుర్తించి, వారికి తగిన రివార్డులు మరియు ప్రశంసా పత్రాలతో ప్రోత్సహిస్తామన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, చట్టాన్ని అతిక్రమించినా లేదా నేరస్థులకు అనుకూలంగా వ్యవహరించినా ఎంతటి వారినైనా సహించేది లేదు. అలాంటి వారిపై శాఖాపరమైన కఠిన క్రమశిక్షణా చర్యలు తప్పవు. ఈ సమావేశంలో నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ ఎం.జావళి ఐపీఎస్, కోర్టు మానిటరింగ్ సెల్ (సి ఎం ఎస్) అధికారులు, మరియు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన అదికారులు కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# జిల్లాలో 11,390 హెక్టార్లలో పంట నష్టం

**పరిహారం కోసం అన్నదాతల ఎదురుచూపులు**

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు -మే 22 :**

మంతా తుఫాను ప్రభావం కారణంగా ఆర్థికంగా నష్టపోయిన అన్నదాతలు పంట నష్టపరిహారం కొరకు ఎదురుచూపులు చూస్తున్నారు. గత ఏడాది అక్టోబర్ నెలలో బంగాళాఖాతంలో ఏర్పడి తీవ్రమైన తుఫానుగా మారి రైతుల గుండెల్లో అలజడులు సృష్టించింది. వరి పంట పొట్ట కొచ్చే దశలో తుఫాను సృష్టించిన ప్రభావం రైతులను కోలుకోని విధంగా దెబ్బతీసింది. నంద్యాల జిల్లాలో వేలాది ఎకరాల వరి పంటలు నీట మునిగిపోయి రైతులను కోలుకొని విధంగా దెబ్బతీసింది. నంద్యాల జిల్లాలో అన్ని మండలాల్లో కంటే బండి ఆత్మకూరు మండలంలోని 1847.15 హెక్టార్లలో పంట నష్టం సంభవించింది. ప్రత్యేకించి బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామానికి సమీపంలో ఉన్న మంగళేటి కాలువ, తుమ్మలచెరువు లలో నీరు పొంగి ప్రవహించి పంట నష్టంతోపాటు రెండు గ్రామాల ప్రజల జీవితాన్ని అతలాకుతలం చేసింది. నీట మునిగిన పంటలను కాపాడుకునేందుకు అన్నదాతలు అష్ట కష్టాలు పడాల్సి వచ్చింది. రైతులు అపార నష్టాన్ని చవిచూడాల్సి రావడంతో జిల్లా యంత్రాంగం మొత్తం ఈ రెండు గ్రామాలపైనే దృష్టి సారించి రైతన్నలకు అండదండలుగా మేమున్నామంటూ భరోసా కల్పించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అప్పట్లో రెండు గ్రామాలను సందర్శించి బాధిత రైతాంగాన్ని ఓదార్చారు. ప్రభుత్వం నుండి రైతులకు ఆర్థిక సహాయం అందజేయడంలో కృషి చేస్తానని ప్రకటించడం జరిగింది. మంతా తుఫాను ప్రభావం కారణంగా రాష్ట్రంలో 5260 కోట్ల నష్టం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అంచనాలు తయారు చేశారు. నవంబరు నెల నాలుగవ తేదీన వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలను సందర్శించి రైతులకు జరిగిన పంట నష్టం పై నివేదికలు తయారు చేశారు. ఆత్మకూరులో 1405.46 హెక్టార్ల లోను, సం జామలలో 373.46 హెక్టార్ల లోను, నంద్యాలలో 596.33, రుద్రవరంలో 10 37.69, పాణ్యం లో 239.02, కొలిమి గుండ్లలో 6.5 ఒకటి, ఉయ్యాలవాడలో 289.56, బండి ఆత్మకూరులో 1847.15, కోవెలకుంట్లలో



674.16, జూపాడు బంగ్లాలో 232.62, దొర్ని పాడు లో 17.92, నందికొట్కూరులో 102.96, మహానందిలో 606.9 8, పాములపాడు లో 713.03, వెలుగోడు లో 198.42, బనగానపల్లెలో 67.35, చాగలమర్రిలో 1374.50, గడివేములలో 211.12, కొత్తపల్లిలో 963.27, ఆళ్లగడ్డలో 170.50, అవుకులో 4.31, గోస్పాడు మండలంలో 258.02 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనాలు తయారు చేశారు. ఈ లెక్కన నంద్యాల జిల్లాలో 11,390. 34 హెక్టార్లలో పంట నష్టం జరిగిందని ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగింది. నివేదికలు పంపి 7 నెలల కాలం సమీపిస్తున్నప్పటికీ, పంట నష్టపరిహారం అందజేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం నాటికైనా పంట నష్టపరిహారం అందజేస్తే, రైతన్నలను ఆదుకున్నట్లుగా ఉంటుందని అన్నదాతలు భావిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ఈ విషయంపై చొరవ తీసుకొని రైతులకు పంట నష్టం పరిహారం అందజేయడంలో కృషి చేయాలని జిల్లా రైతాంగం కోరుకుంటూ ఉంది.

# మే 31 మహాసభను జయప్రదం చేయండి



**--రాయలసీమ సాగునీటి సాధన సమితి పిలుపు.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

మే 31న నంద్యాలలో నిర్వహించనున్న 'సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన' 10వ వార్షికోత్సవ మహాసభ విజయవంతానికై రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యవర్గ సభ్యులు ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఇందులో భాగంగా నంద్యాల జిల్లా బండిఆత్మకూరు మండలంలోని పార్నపల్లె, సంతజూటూరు, బండిఆత్మకూరు గ్రామాలలో సమితి కార్యవర్గ సభ్యులు రాఘవేంద్రగౌడ్, పట్నం రాముడు విస్తృతంగా పర్యటించారు. అక్కడి రైతాంగంతో సమావేశమై రాయలసీమ ఎదుర్కొంటున్న తీవ్ర సాగునీటి సమస్యలపై అవగాహన కల్పించారు. మే 31న జరిగే మహాసభకు రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమితి నాయకులు రాఘవేంద్రగౌడ్, పట్నం రాముడు మాట్లాడుతూ.. పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాయలసీమ వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలు గడుస్తున్నా సాగునీటి ప్రాజెక్టులు పూర్తికాకపోవడం, పాలకుల వైఫల్యాల వల్లే నేడు సాగునీటి హక్కులు ఉండి కూడా రైతాంగం కరవు బారిన పడాల్సి వస్తోందని మండిపడ్డారు. రాయలసీమలో పండే ఆరుతడి పంటలు, ఉద్యానవన పంటలకు సరైన మద్దతు ధరలు కల్పించకపోవడం వల్ల రైతులు అప్పులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వందేళ్ళ చరిత్ర వున్న కెసి కెనాల్ స్థిరీకరణకు గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం, సిద్దేశ్వరం అలుగు నిర్మాణాలను తక్షణమే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2016 మే 31న 30,000 మందితో సాగిన 'సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన' స్ఫూర్తితో.. రాయలసీమ ఆత్మగౌరవాన్ని, హక్కులను చాటిచెప్పడానికి మే 31 న నంద్యాలలోని చాబోలు మెట్ట దగ్గర వున్న కళ్యాణ మండపంలో జరిగే 10వ వార్షికోత్సవ మహాసభ ఒక వేదిక కానుందని సమితి నాయకులు స్పష్టం చేశారు. ఈ హక్కుల పోరాటంలో ప్రతి ఒక్క రైతు భాగస్వామి కావాలని, మన గళమే సీమ భవిష్యత్తుకు దిక్సూచి అని పేర్కొంటూ.. బండిఆత్మకూరు మండల రైతాంగం స్వచ్ఛందంగా తరలివచ్చి మహాసభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆస్తి కోసం పినతల్లిని హత్య

**రెండు ఎకరాల భూమి వివాదం రక్తపాతానికి దారి**

**సులువాయి గ్రామంలో విషాద ఘటన**

**నిందితుడి కోసం గాలింపు చేపట్టిన పోలీసులు**

**హోళగుంద పల్లె వెలుగు మే 22**

హోళగుంద మండలం సులువాయి గ్రామంలో ఆస్తి వివాదం హత్యకు దారితీసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. కుటుంబంలో కొనసాగుతున్న భూమి తగాదాల నేపథ్యంలో పినతల్లిని కొడుకు వేటకొడవలితో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన గాదిలింగ కుటుంబంలో చాలాకాలంగా ఆస్తి వివాదాలు కొనసాగుతున్నాయి. గాదిలింగ రెండో భార్య ఎల్లమ్మకు జీవనాధారంగా రెండు ఎకరాల భూమి ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే అదే భూమిని తన పేరుమీద రాయాలని పెద్ద భార్య కుమారుడు శేకన్న కోరుతూ వస్తున్నట్లు సమాచారం. శు



క్రవారం రాత్రి మద్యం మత్తులో ఉన్న శేకన్న ఎల్లమ్మ ఇంటికి వెళ్లి భూమిని తన పేరుమీద రాయాలని ఒత్తిడి తెచ్చినట్లు తెలిసింది. దీనిపై ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆగ్రహానికి లోనైన శేకన్న ముందుగా కర్రతో దాడి చేసి, అనంతరం ఇంటి బయట నిద్రిస్తున్న ఎల్లమ్మపై వేటకొడవలితో విచక్షణారహితంగా దాడి చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. తీవ్ర గాయాలతో ఎల్లమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. ఘటన అనంతరం నిందితుడు పరారైనట్లు సమాచారం. ఉదయం ఘటన వెలుగులోకి రావడంతో గ్రామంలో విషాద



వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఎల్లమ్మ మృతదేహాన్ని చూసి ఆమె కుమార్తెలు కన్నీరుమున్నీరుగా విలపించడం గ్రామస్తులను కలచివేసింది. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర ఆందోళన నెలకొంది.

# తెలంగాణ రాష్ట్ర కుమ్మర ఆత్మ గౌరవ భవన్ నిర్మాణ నిధుల మంజూరు చేయండి



**హైదరాబాద్. మే 22 (పల్లె వెలుగు ) :**

కుమ్మర్ల సామాజిక ఆర్థిక విద్యా సాంస్కృతిక వికాసానికి యువత మహిళల ఉపాధి సాంకేతిక శిక్షణ వృత్తి నైపుణ్యానికి కేంద్రంగా విలసిల్లే తెలంగాణ రాష్ట్ర కుమ్మర ఆత్మ గౌరవభవన్ నిర్మాణానికి బడ్జెట్ నిధుల కేటాయింపుకు నిధుల మంజూరి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి తెలంగాణ బీ 'సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తమ సంసిద్ధతను వ్యక్తం చేశారు.తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే బీసీల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి బడ్జెట్ కేటాయించనున్నట్లు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు.హైదరాబాద్ లోని సంక్షేమ భవన్ (మాసబ్ ట్యాంక్)లో బీసీ ఫైనాన్సు కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ అద్యక్షులు నేదునూరి కనకయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కాకులారం కృష్ణ తో కూడిన ప్రతినిధుల బృందం బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి కాంత్ గౌడ్ కి ఆత్మ గౌరవభవన్ నిర్మాణానికి నిధుల మంజూరి కి వినతిపత్రం సమర్పించారు.

# కిశోర వికాసం పై వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమం



**దొర్నిపాడు -మే 22 పల్లె వెలుగు న్యూస్**

మండల కేంద్రమైన దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు శు క్రవారం కిషోర్ వికాసం పై వేసవిసెలవులశిక్షణ కార్యక్రమాన్ని ఐ,సి,డి,ఎస్ సూపర్వైజర్ ప్రభాకరమ్మ ఆధ్వర్యంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ సామాజిక కార్యకర్త ఓబులమ్మ అధ్యక్షతన శిక్ష కార్యక్రమం నిర్వహించారు,ఈసందర్భంగా వారుమాట్లాడుతుబాలబాలికల ఆరోగ్యం, సైబర్ నేరాలు ,ఆర్థిక అంశాలు,హెల్ప్ లైన్ నంబర్1098 గురించి, కిషోర్ బాలికలకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు వెంకటసుబ్బమ్మ ,మంజుల లక్ష్మీదేవి, రమాదేవి ,మహాలక్ష్మి బాల బాలికలుపాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి

**కొలిమిగుండ్ల (మే 22 పల్లె వెలుగు న్యూస్) :-**

కొలిమిగుండ్ల మండలంలోని బందార్లపల్లె గ్రామానికి చెందిన చాకలి రామాంజనేయులు మృతి వయసు( 53). వివరాల్లోకి వెళితే బందర్ల పల్లె గ్రామంలో చాకలి ఆంజనేయులు తండ్రి రామాంజనేయులు,వయస్సు 53సంలు, తండ్రి కొండప్ప అను వ్యక్తి నిన్న సాయంత్రం లక్ష్మీకాంత రెడ్డి గని గుంత వద్దకు బట్టల డ్రమ్ము ఎత్తుకొని వెళ్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి అక్కడ ఉన్న కరెంట్ మోటార్ పై పడగా కరెంట్ షాక్ గాయాలు అవ్వగా, చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొని వెళ్లగా అప్పటికే చనిపోయినడాని డాక్టర్లు తెలిపారు అని మృతుని కుమారుడు చాకలి వెంకట ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది.



## నన్నూరు - లొద్దిపల్లి మధ్య రోడ్డు పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతి: ఓర్వకల్లు ఎస్సై యు. సునీల్ కుమార్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



నన్నూరు - లొద్దిపల్లి గ్రామాల మధ్య ప్రధాన రహదారి పక్కన ఒక గుర్తుతెలియని వ్యక్తి చనిపోయి పడి ఉన్నట్లు ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) యు. సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మృతుడికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదని, ఇతని గురించి ఎవరికైనా ఏమాత్రం సమాచారం తెలిసినా వెంటనే ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ ఎస్సై ఖ. సునీల్ కుమార్ (మొబైల్ నెంబర్: 9121101067) కు సంప్రదించి సమాచారం అందించాలని ఆయన కోరారు. మృతుడిని గుర్తించేందుకు ప్రజలు, వాహనదారులు సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## పోలీసులను ఆశ్రయించిన మైనర్ ఇరిగేషన్ అధికారులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 22 :**

బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలోని కొత్తచెరువులో కొందరు ఆక్రమణదారులు చెరువులో పొలాన్ని అక్రమంగా సాగు చేసుకుంటున్నారని ఈ విషయంపై ఆక్రమణల దారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మైనర్ ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు శుక్రవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మైనర్ ఇరిగేషన్ శాఖకు చెందిన డి ఈ మురళీకృష్ణ, ఏఈ అర్జున్ సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని కొత్త చెరువు లో కొంతమంది వ్యక్తులు ఏళ్ల తరబడి నుండి కొత్త చెరువులో భూమిని ఆక్రమించుకొని పంటలను సాగు చేసుకుంటూ ఉన్నారు. ఈ విషయంపై గత ఏడాది మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇచ్చిన 15 రోజుల లోపల ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగిపోవాలని హెచ్చరికలు జారీ చేశారు. ఈ విషయంపై ఆక్రమణల దారుల నుండి ఎలాంటి చలనం కనిపించలేదు. ఈనెల 5వ తేదీన జిల్లా నీటిపారుదల శాఖ ఎస్ ఇ శంకర్ రెడ్డి నారాయణపురం చేరుకొని కొత్తచెరువు లో ఆక్రమణలను పరిశీలించారు. చెరువులో భూమి ఆక్రమణలకు గురైనట్టుగా గుర్తించారు. ఈ నేపథ్యంలో మైనర్ ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. చెరువులో స్థలాన్ని ఆక్రమించుకున్న వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. కొత్తచెరువు విస్తీర్ణం 32 ఎకరాలు ఉండగా 22 ఎకరాల భూమి ఆక్రమణకు గురి అయింది. బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో అధికారులు ఫిర్యాదు చేయడంతో పాటు నంద్యాల తాలూకా సిఐ కి కూడా ఫిర్యాదు చేశారు. బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయాన్ని తాసిల్దార్ పద్మావతమ్మ కు కూడా సమాచారం అందించారు.

## ఎన్నాళ్లీ కష్టాలు



జిల్లాలో గ్యాస్ కష్టాలు ఇంకా కొనసాగుతున్నాయి. గ్యాస్ ఏజెన్సీల వద్ద వందలాది మంది వినియోగదారులు సిలిండర్ల కోసం గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోంది. ఎస్.కోట పట్టణంలోని ఓ గ్యాస్ ఏజెన్సీ వద్ద గుమిగూడిన వినియోగదారులు.జిల్లాలో గ్యాస్ కష్టాలు ఇంకా కొనసాగుతున్నాయి. గ్యాస్ ఏజెన్సీల వద్ద వందలాది మంది వినియోగదారులు సిలిండర్ల కోసం గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోంది. పనులు మానుకొని తెల్లవారుజాము నుంచే గోడౌన్‌ల వద్ద క్యూ కట్టేస్తున్నారు. సిలిండర్లను డోర్ డెలివరీ చేస్తామని ఏజెన్సీల నిర్వాహకులు చెబుతున్నా వారు వినడం లేదు. బుక్ చేసి పదిహేను రోజులు దాటిందని, సిలిండర్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. సిలిండర్ చేతికి అందేవరకూ కదలడం లేదు. అమెరికా-ఇరాన్ యుద్ధం మొదలైన నాటి నుంచి ఈ కష్టాలు ఎక్కువయ్యాయి. గ్యాస్ కొరత లేదని ప్రజాప్రతినిధులు, అధికారులు చెబుతున్నప్పటికీ ఏజెన్సీలు మాత్రం డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయలేకపోతున్నాయి. సిలిండర్‌ను బుక్ చేసిన తరువాత వినియోగదారుడు నెలరోజుల పాటు అడగకుంటే ఇక దాని గురించి మరిచిపోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

## వైసీపీ జీర్ణించుకోలేకపోతోంది: మంత్రి టీజీ భరత్





కర్నూలు సర్వజన ఆసుపత్రి అన్నా క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి
భోజన నాణ్యతపై రోగులు, వృద్ధులతో ఆరా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కూటమి ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న మంచి పనులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ విమర్శించారు. శుక్రవారం కర్నూలు సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్) ఆవరణలోని అన్నా క్యాంటీన్‌ను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వృద్ధులు, మహిళలు, రోగుల సహాయకులతో మంత్రి స్వయంగా మాట్లాడారు. భోజనం సక్రమంగా అందుతోందా? రుచికరంగా ఉందా? అంటూ ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం క్యాంటీన్ పరిసరాలను, వంట గదిని పరిశీలించి, స్వయంగా ప్రజలకు వడ్డించారు. పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్లు: అనంతరం మంత్రి టీజీ భరత్ మీడియాతో మాట్లాడుతూ.. అన్నా క్యాంటీన్లలో అందుతున్న సేవలపై వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకే ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టామన్నారు. సుదూర ప్రాంతాల నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు, రోగుల బంధువులకు ఈ క్యాంటీన్ ఎంతో ఆసరాగా నిలుస్తోందని చెప్పారు. క్యాంటీన్ భోజనంపై ప్రజల నుండి వంద శాతం సానుకూల స్పందన వస్తోందని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కక్షసాధింపు చర్యల్లో భాగంగా అన్నా క్యాంటీన్లను మూసివేసి పేదల పొట్టకొట్టిందని, అరాచక పాలన సాగించిందని ధ్వజమెత్తారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి పేదల ఆకలి తీరుస్తుంటే, వస్తున్న మంచి పేరును తట్టుకోలేక వైసీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.

## ఘనంగా చిన్మయ మిషన్ 75వ వేడుకలు: అమృత వాహన యాత్రను ప్రారంభించిన మంత్రి టీజీ భరత్, గౌరు వెంకటరెడ్డి





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలోని నంద్యాల చెక్‌పోస్ట్ సమీపంలో గల మల్లికార్జున ఫర్నిచర్ వద్ద పూజ్య స్వామి చిన్మయానంద వారి 'చిన్మయ మిషన్' 75వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన "చిన్మయ అమృత వాహన యాత్ర"ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపి ఇన్‌ఛార్జ్ గౌరు వెంకటరెడ్డి కలిసి జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో ఆధ్యాత్మిక, నైతిక విలువలను పెంపొందించడంలో చిన్మయ మిషన్ గత ఏడు దశాబ్దాలుగా చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. స్వామి చిన్మయానంద ప్రబోధించిన దివ్య సందేశాలను, భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను ఈ అమృత వాహన యాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో చిన్మయ మిషన్ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, కూటమి నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, కలెక్టర్ డా. ఏ. సిరి







మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఘనంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక
ఓర్వకల్లు, కల్లూరు మండలాల ప్రజల నుండి అర్జీల స్వీకరణ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలను అందించడమే ప్రస్తుత ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి, కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి స్పష్టం చేశారు. శుక్రవారం కర్నూలు నగరంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఓర్వకల్లు, కల్లూరు మండలాలు, అలాగే కల్లూరు అర్బన్ పరిధిలోని 16 వార్డుల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో ఎమ్మెల్యే, కలెక్టర్‌కు సమర్పించారు. అర్జీలను కూలంకషంగా పరిశీలించిన అనంతరం వారు అధికారులతో సమీక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణమే స్పందించి, నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్జీదారులకు న్యాయం జరిగేలా చూడాలని, వినతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం: కుప్పకూలిన పురాతన చెన్నకేశవ స్వామి ఆలయ పై కప్పు

**మన్యం భూములున్నా పట్టించుకోని ఎండోమెంట్ అధికారులు**

**కమిటీ ఉన్నా లేనట్లే భక్తుల తీవ్ర ఆగ్రహం**

**పల్లె వెలుగు-ప్యాపిలి**

మండల కేంద్రమైన ప్యాపిలిలో అపచారం జరిగింది. శతాబ్దాల చరిత్ర కలిగిన, అత్యంత పురాతనమైన చెన్నకేశవ స్వామి ఆలయ పైకప్పు గురువారం రాత్రి కూలిపోయింది. గత కొంతకాలంగా ఆలయం శిథిలావస్థకు చేరినా, సంబంధిత దేవాదాయ శాఖ అధికారులు , స్థానిక కమిటీ సభ్యులు పట్టించుకోకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు, భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎకరాల భూములున్నా.. ఎండబెట్టారు! విశ్వసనీయ సమాచారం మేరకు.. ఈ పురాతన చెన్నకేశవ స్వామి ఆలయానికి ఎకరాల మన్యం భూములు ఉన్నాయి. ఈ భూముల ద్వారా ఏటా భారీగానే ఆదాయం వస్తున్నప్పటికీ, ఆలయ నిర్వహణను మాత్రం గాలికొదిలేశారు. కమిటీ ఉన్నా లేనట్లే.. అధికారుల నిద్రమత్తు! ఆలయ పర్యవేక్షణ కోసం అధికారికంగా కమిటీ ఉన్నప్పటికీ, అది కేవలం కాగితాలకే పరిమితమైందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయ గోడలు బీటలు వారి, కూలిపోయే స్థితికి చేరినా ఎండోమెంట్ అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. అధికారుల నిర్లక్ష్యం, కమిటీ సభ్యుల బాధ్యతారాహిత్యం వల్లే గురువారం రాత్రి ఆలయ



పైకప్పు కూలిందని గ్రామస్థులు మండిపడుతున్నారు. వెల్లువెత్తుతున్న నిరసనలు.. చారిత్రక సంపదగా నిలవాల్సిన ఆలయం ఇలాశిథిలమైపోవడంపై  భక్తులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటికైనా నిద్రమత్తు వీడి, తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆలయ పైకప్పు కూల్చివేతకు కారణమైన నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తీసుకోవాలని, మన్యం భూముల ఆదాయాన్ని రాబట్టి, చెన్నకేశవ స్వామి ఆలయాన్ని పునర్నిర్మించాలని ప్యాపిలి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన ముస్లిం మైనార్టీ విద్యార్థులకు అంజుమన్ సంస్థ ద్వారా ఇచ్చే స్కాలర్షిప్స్ ధరఖాస్తులు ఆహ్వానం

**-ముస్లిం విద్యార్థులు  అవకాశం సద్వినియోగం చేసుకోండి - నశ్యం అబ్దుల్ ఖుద్దూస్.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



గత పదిహేనేళ్ళగా ఇస్తున్నట్లే ఈ విద్యా సంవత్సరం (2025 -26) పదవతరగతి లో ఉత్తీర్ణత సాధించిన నంద్యాల పరిధిలోని ముస్లిం మైనార్టీ విద్యార్థులకు అంజుమన్ సంస్థ ద్వారా ప్రతి విద్యార్థికి రూ. 3000/- స్కాలర్షిప్ ఇస్తున్నట్లు అంజుమన్ అధ్యక్షులు నశ్యం అబ్దుల్ ఖుద్దూస్ తెలిపారు. ఈ సంవత్సరం పదవతరగతి పాస్ అయి, ఉన్నత చదువులకు వెళ్ళబోయే ముస్లిం మైనార్టీ విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశం వినియోగించు కోవాలని  ఖుద్దూస్ కోరారు. అంజుమన్ సంస్థ ముస్లింల కోసం చేసే సేవలో ఇదొకటని ఆయన అంజుమన్ సేవలు తెలిపారు. ఆర్టిసి బస్టాండ్ ఎదురుగా గల అంజుమన్ సంస్థలో ఉచితంగా లభించే దరాఖాస్తు ఫారంలో పూర్తి వివరాలు నింపి ఆధార్ కార్డు,10వ తరగతి మార్క్ లిస్ట్, స్టడీ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు, కళాశాలలో చేరిన ధృవీకరణ పత్రం, రెండు ఫోటోలు జతచేసి జూన్ 20వ తేది లోపు పూర్తి చేసిన దరఖాస్తులను అంజుమన్ సంస్థ లో అందజేయాలన్నారు. స్కాలర్షిప్ పంపిణి తేది తదనంతరం ప్రకటించబడును. ఎన్.ఏ.ఖుద్దూస్ అధ్యక్షులు అంజుమన్, నంద్యాల. 9866242724

# పర్యాటకాభివృద్ధితో జిల్లా స్థూల దేశీయోత్పత్తి పెరుగుదల






**పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలకు విస్తృత అవకాశాలు.**

**జిల్లా కలెక్టర్  జి. రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం ద్వారా జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జి డి పి) పెరుగుదలతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పర్యాటక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ప్రాంతీయ పర్యాటక అధికారి ఓబులమ్మ, జిల్లా పర్యాటక అధికారి విజయలక్ష్మి, టూరిజం కార్పొరేషన్ అధికారి లక్ష్మీనారాయణతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఇప్పటికే 22 ప్రధాన పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాకు వచ్చే పర్యాటకులు ఎక్కువగా శైవక్షేత్రాల దర్శనానికే పరిమితమవుతున్నారని, ఇకపై వారికి ఆహ్లాదకరమైన వాతావరణం, నాణ్యమైన వసతి, భోజన సదుపాయాలు, వినోదాత్మక కార్యక్రమాలు అందుబాటులోకి తీసుకువస్తే పర్యాటకుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ఉన్న ప్రైవేట్ సంస్థలు, వ్యక్తులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం నంద్యాల పట్టణంలో ప్రముఖ ప్రాంతంలో రెండు ఎకరాల భూమిని గుర్తించినట్లు వెల్లడించారు. శ్రీశైలానికి వచ్చే భక్తులు, పర్యాటకుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని దైవిక్, వి.టి.ఎస్ హాస్పిటాలిటీ సంస్థలకు కూడా స్థలాల కేటాయింపు జరిగినట్లు కలెక్టర్ చెప్పారు. సిద్ధేశ్వరం ప్రాంతంలో హెల్త్ రిసార్ట్ ఏర్పాటు చేస్తే శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు అనుకూల వాతావరణం కలుగుతుందని పేర్కొన్నారు. యాగంటి, అహోబిలం ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అక్టోబర్, నవంబర్ నెలల్లో బెలుం, నంది ఉత్సవాలను నిర్వహించే దిశగా సమగ్ర డీపీఆర్ సిద్ధం చేయాలని టూరిజం అధికారిని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభమైన తర్వాత జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ ను సూచించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మాట్లాడుతూ జిల్లాలోని పర్యాటక ప్రాంతాల సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్‌లో మరింత ఆకర్షణీయంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక ప్రాంతాల ఫోటోలు, ప్రత్యేకతలు హోమ్‌పేజీలోనే స్లైడింగ్ రూపంలో అందుబాటులో ఉంచితే పర్యాటకులను ఆకట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాగే గత మూడు సంవత్సరాలుగా జిల్లాకు వచ్చిన పర్యాటకుల సంఖ్యపై సమగ్ర డేటా సేకరించి విశ్లేషించాలని సూచించారు. ఇందుకోసం టూరిజం, ఎండోమెంట్స్, ఆర్టీసీ, హోటల్ అసోసియేషన్ల సమన్వయంతో సమాచారాన్ని సేకరించాలని జేసీ తెలిపారు. ప్రతి పర్యాటక ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి స్థానిక స్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. బెలుం గుహలు వంటి ప్రాంతాలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్కూళ్లు, కళాశాలలు ప్రారంభమైన వెంటనే దసరా సెలవులను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా టూరిజం ప్యాకేజీల ప్రచారం చేపట్టాలని సూచించారు. అటవీ శాఖతో సమన్వయంగా పనిచేస్తే పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో పనుల పునరావృతం లేకుండా సమర్థవంతంగా ముందుకు సాగవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు.

# సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆశ్లేష బలి సర్పశాంతి పూజలు

**ఘనంగా హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు**

**తీర్థప్రసాదాలు స్వీకరించిన భక్తులు**



**పల్లె వెలుగు  కర్నూలు  బ్యూరో**



స్థానిక శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఆశ్లేష నక్షత్రం సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆశ్లేష బలి సర్ప శాంతి పూజ, హోమం అత్యంత భక్తిశ్రద్ధలతో విశేషంగా నిర్వహించారు. అవధూత దత్త పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ఆశీస్సులతో ఈ పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఆలయంలో నిర్వహించిన ఈ ప్రత్యేక శాంతి పూజల్లో వెంకట నారాయణ, కళ్యాణి దంపతులు పాల్గొని సంకల్పం చెప్పుకున్నారు. అర్చకుల వేదమంత్రాల మధ్య హోమ క్రతువును ముగించి, స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# నేడు నంద్యాలలో అధికారులతో డెడికేటెడ్ కమీషన్ చైర్మన్ సమీక్ష సమావేశం

**రుద్రవరం. పల్లె వెలుగు :**



నేడు జిల్లా కేంద్రంమైన నంద్యాల లోని కలెక్టర్ పి జి ఆర్ ఎస్ సమావేశ భవనం లో సంబంధిత అధికారులతో డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఐఏఎస్ రిటైర్డ్ సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి శుక్రవారం తెలిపారు. డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ నంద్యాల జిల్లాలో అధికారిక పర్యటన చేయనున్నారని, ఇందులో భాగంగా నేడు మధ్యాహ్నం 3:30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కలెక్టర్ పి జి ఆర్ ఎస్ సమావేశ భవనం లో అధికారులతో ఏర్పాటు చేయడం జరిగినదన్నారు. అలాగే అదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల అంశంపై ఆసక్తి ఉన్న కుల సంఘాలు, సామాజిక సంస్థలు, ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలనుండి వినతులు మెమొరాండంలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ విషయంపై అవగాహన అభిప్రాయం ఉన్నవారు తమ వద్ద ఉన్న ఆధారాలతో కూడిన వినతి పత్రాలను డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ కు స్వయంగా సమర్పించుకోవాలని ఎంపీడీవో కోరారు.

# చాగంటి కోటేశ్వరరావు యుగ పురుషుడు -మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

**మొదటి పేజీ తరువాయి**



ఏపీలోనే అతిపెద్ద గోశాల కర్నూలులోనే ఉంది: మంత్రి టీజీ భరత్...రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ.. చాగంటి కోటేశ్వరరావు కర్నూలు గడ్డపై అడుగుపెట్టడం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. ఆయనకు క్యాబినెట్ ర్యాంక్ హోదా ఉన్నప్పటికీ, ఎంతో నిరాడంబరంగా సామాన్యుడిలా ప్రయాణిస్తారని ప్రశంసించారు. రాజకీయాల్లో నాయకులు ఎలా నడుచుకోవాలో కూడా చాగంటి గారు తమ ప్రవచనాల్లో దిశానిర్దేశం చేయాలని మంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్‌లోనే అతిపెద్దదైన గాయత్రి గోశాల కర్నూలులో ఉండటం గర్వకారణమని, ఇందులో 1200కు పైగా ఆవులను సంరక్షిస్తున్నామని తెలిపారు. గోమాతకు ఎలా పూజ చేయాలో చాగంటి  పుస్తక రూపంలో అందించడం వల్ల సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. గోవు సంచరించిన ప్రదేశమే పరమ పవిత్రం: చాగంటి కోటేశ్వరరావు. అనంతరం చాగంటి కోటేశ్వరరావు భక్తులనుద్దేశించి ప్రవచనం చేస్తూ.. హిందూ ధర్మంలో గోసేవకు మించినది లేదన్నారు. మహోత్కృష్ట దానం: ప్రపంచంలో గోదానం కంటే మిన్నయైన దానం మరొకటి లేదు. మానసిక ఉల్లాసం: ప్రతి ఒక్కరూ నిత్యం గోమాతను స్మరించుకోవడం వల్ల మనసుకు ఎనలేని ఉత్సాహం, ప్రశాంతత లభిస్తాయి. పవిత్రత: గోవులు సంచరించిన ప్రదేశం కంటే పవిత్రమైన స్థలం ఈ సృష్టిలోనే ఇంకెక్కడా ఉండదు. ప్రతి ఇంటా గోసేవ జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో గాయత్రి గోశాల ప్రతినిధులు, గాయత్రి గోసేవ సమితి సభ్యులు, నగర ప్రముఖులు మరియు వేలాది మంది భక్తులు పాల్గొని ప్రవచనామృతాన్ని గ్రోలారు.

# పారాక్వాట్ గడ్డి మందు నిషేధం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 22 :**

పారాక్వాట్ గడ్డి మందును ప్రభుత్వం పూర్తిగా నిషేధించినదని వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలో పురుగుల మందు దుకాణాన్ని తనిఖీ చేశారు. ప్రాణహాని కలిగించే ప్రమాదకరమైన పారాక్వాట్ డైక్లోరైడ్ అనే గడ్డి మందును దేశవ్యాప్తంగా నిషేధించాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, వైద్యులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో కూడిన నిపుణుల కమిటీ ఈ రసాయనాన్ని పూర్తిగా నిషేధించాలని సిఫార్సు చేయడంతో ప్రభుత్వం ఈ దిశగా నిర్ణయం తీసుకున్నట్లు ఏవో తెలిపారు. పత్తి, వరి మొక్కజొన్న పంటల లో కలుపు నివారణకు రైతులు ఈ గడ్డి మందులు వినియోగిస్తారని, తక్కువ ధరకే లభించడం సత్వరంగా ఫలితాలను ఇవ్వడం వల్ల దీనికి డిమాండ్ పెరిగిందని అన్నారు విషపూరితమైన ఈ గడ్డి మందును ఉపయోగించడం వల్ల వివిధ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని, కిడ్నీలు ఊపిరితిత్తులు, కాలేయం దెబ్బ తినడం పార్కింగ్ సన్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ గడ్డి మందు ప్రభావం వల్ల నెలకు 20 మందికి పైగా రైతులు కూలీలు మరణిస్తున్నట్లుగా గణాంకాలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 2026 మే 22 నుంచి 60 రోజులపాటు గడ్డి మందు అమ్మకాలు వినియోగం నిల్వలపై నిషేధం విధించదని పేర్కొన్నారు. మండలంలో పురుగుల మందు దుకాణాలలో ఈ నిషేధిత పారాక్వాట్ డైక్లోరైడ్ గడ్డి మందును అమ్మకాలు చేయకూడదని డీలర్లను ఏవో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తారణ సిబ్బంది ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

# హరినగరంలో జెన్ భాగీధారి కార్యక్రమం



**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండల పరిధిలోని హరినగరం గ్రామంలో శుక్రవారం జన్ భాగీదారి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూన్ సున్వాయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా చెంచుల జీవనం విది విధానాలు నిర్దిష్ట కార్యకలాపాలు అభివృద్ధి వంటి తదితర చెంచుల పురోగతి విధానంపై క్షేత్రస్థాయిలో చెంచులతో సంప్రదించడం జరిగిందని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా గిరిజనుల నుండి సమస్యల అర్జీలను స్వీకరించామని ఎంపీడీవో తెలిపారు. అలాగే నరసాపురం స్వర్ణ గ్రామం నందు సచివాలయం సిబ్బంది నిర్వహిస్తున్న సెన్సెస్ 2027 సర్వే ప్రక్రియను తనిఖీ చేసినట్లు ఎంపిడివో తెలిపారు. సర్వే ప్రక్రియపై సిబ్బందిని అడిగి తెలుసుకుని సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించినట్లు ఎంపీడీవో తెలిపారు.

# కేసుల నిరూపణ అత్యంత కీలకం


**నంద్యాల క్రైమ్, మే 22 పల్లె వెలుగు**



సమాజంలో నేరాల శాతం తగ్గడానికి, బాధితులకు న్యాయం జరగాలన్నా కోర్టుల్లో కేసుల నిరూపణ అత్యంత కీలకమని అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.యుగం ధర్ బాబు పేర్కొన్నారు. మాట్లాడుతున్న ఏఎస్పీ యుగంధర్‌బాబు. సమాజంలో నేరాల శాతం తగ్గడానికి, బాధితులకు న్యాయం జరగాలన్నా కోర్టుల్లో కేసుల నిరూపణ అత్యంత కీలకమని అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.యుగం ధర్ బాబు పేర్కొన్నారు. నంద్యాల సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్లు, కోర్టుల్లో పెండింగ్ కేసులు, నిందితులకు శిక్ష పడేలా చేయ డంలో కోర్టు కానిస్టేబుళ్ల పాత్రపై శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నేరస్తులకు శిక్షపడేలా కేసుల దర్యాప్తు చేపట్టాలన్నారు. ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి రివార్డులు ఇస్తామని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆయన సూచించారు.

# పీఎం సూర్య ఘర్ పనుల్లో నిర్లక్ష్యం విడనాడండి





**లక్ష్యాల సాధనలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం అమలులో పురోగతిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మండల స్థాయి విద్యుత్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్, డీఈలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ మరియు కుసుమ్ పథకాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లాకు కేపెక్స్ మరియు యూఏఎం మోడళ్ల కింద కలిపి 51 వేల లక్ష్యాలు కేటాయించగా, ఇప్పటివరకు కేవలం 4,047 పనులు మాత్రమే పూర్తవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కేపెక్స్ మోడల్ కింద 22,655 అప్లికేషన్లు, యూఏఎం మోడల్ కింద 28,326 అప్లికేషన్లు నమోదైనప్పటికీ, పురోగతి సాధించలేకపోయారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు చేరువై అవగాహన కల్పించడం, లబ్ధిదారులతో ప్రత్యక్ష సమన్వయం కల్పించడం, బ్యాంకు రుణ సదుపాయాలు మరియు విద్యుత్ కనెక్షన్ ప్రక్రియలను వేగవంతం చేయడంలో అధికారులు పూర్తి శ్రద్ధ వహించాలన్నారు. పనితీరు మెరుగుపరచుకోకపోతే సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. నంద్యాలతో పాటు ఆత్మకూరు రూరల్‌లో 3,734 లక్ష్యాలకు గాను కేవలం 62 మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. వెండర్లతో సమన్వయం పెంచి, లబ్ధిదారులకు బ్యాంకింగ్ సదుపాయాలు అందుబాటులోకి తీసుకువచ్చి, విద్యుత్ కనెక్షన్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను గట్టిగా ఆదేశించారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన టీడీపీ నాయకుడు చర్చిల్ కుటుంబానికి 5 లక్షల పార్టీ బీమా చెక్కు అందజేత





**పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం: మంత్రి ఫరూక్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణ పరిధిలోని 33వ వార్డు జ్ఞానాపురానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చర్చిల్ కుటుంబానికి పార్టీ అండగా నిలిచింది. గత మార్చి 8వ తేదీన జరిగిన ఒక దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో చర్చిల్ అకాల మరణం చెందిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని 33వ వార్డు టీడీపీ ఇంచార్జ్ జోసెఫ్ వెంటనే మంత్రి ఎన్ఎండి ఫరూక్ , మరియు యువ నాయకులు ఫిరోజ్, ఫయాజ్ దృష్టికి తీసుకువెళ్లారు. అప్పట్లో చర్చిల్ పార్థివ దేహానికి నివాళులర్పించిన నాయకులు, బాధిత కుటుంబానికి తామున్నామనే భరోసా ఇచ్చారు. మంత్రి ఫరూక్ ఆదేశాల మేరకు వార్డు ఇంచార్జ్ జోసెఫ్ చర్చిల్ కి సంబంధించిన టీడీపీ సభ్యత్వ పత్రాలను మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించి, ప్రమాద బీమా కోసం దరఖాస్తు చేశారు. పార్టీ అధిష్ఠానం వెంటనే స్పందించి రూ. 5,00,000 (ఐదు లక్షల రూపాయల) ప్రమాద బీమాను మంజూరు చేసింది. మే 22వ తేదీన ఈ బీమా సొమ్ముకు సంబంధించిన చెక్కును గౌరవ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. కష్టం వచ్చిన వెంటనే స్పందించి, మంగళగిరి పార్టీ ఆఫీస్ ద్వారా బీమా సొమ్ము త్వరగా అందేలా కృషి చేసినందుకు గాను... మృతుడి కుటుంబ సభ్యులతో పాటు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి, యువ నాయకులు ఫిరోజ్, ఫయాజ్ కి,33వ వార్డు ఇంచార్జ్ జోసెఫ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కష్టకాలంలో పార్టీ తమను ఆదుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అయ్యలూరు జామియా మసీదు నూతన కమిటీ సభ్యులు





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

అయ్యలూరు గ్రామ జామియా మసీదు నూతన కమిటీని నియమించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం నంద్యాలలోని మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో అయ్యలూరు గ్రామ టిడిపి అధ్యక్షులు, మాజీ సర్పంచ్ త్రిలింగేశ్వర్ రెడ్డి నేతృత్వంలో జామియా మసీద్ నూతన కమిటీ సభ్యులు మంత్రి ఫరూక్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మంత్రి ఫరూక్ శాలువాతో సత్కరించి, వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. మసీదు అభివృద్ధికి, ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు. మంత్రి ని కలిసిన వారిలో అయ్యలూరు గ్రామ టిడిపి నాయకులు, జామియా మసీదు నూతన కమిటీ అధ్యక్షులు మరియు సభ్యులు, స్థానిక ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# లక్షల్లో ఆదాయం ఉన్నా అభివృద్ధి సున్నా





చిలకలూరు గ్రామంలో(శిథిలావస్థకు చేరిన దేవాలయాలు.

**రుద్రవరం. పల్లె వెలుగు :**

పూర్వం రాజులు, పెద్దలు దాతలు ఇచ్చిన స్థలాలలో దేవాలయాలు నిర్మించి వాటి నిర్వహణకు వందలాది ఎకరాల భూములను ఇచ్చి ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతము దేవాలయాలు శిథిలావస్థకు చేరి అభివృద్ధికి నోచుకోకుండా కనీసం దీపారాధనకు కరువైన దుస్థితి నేడు చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే మండలంలోని చిలకలూరు గ్రామంలో వందల సంవత్సరాల క్రితం ఈశ్వర ,చెన్నకేశవ స్వామి ఆలయాలను నిర్మించారు. ఆలయానికి దాదాపు 40 ఎకరాల మాన్యం భూమి ఉంది. భూముల ద్వారా వచ్చే ఆదాయంతో పురోహితుని జీతభత్యాలు, దీపారాధన, ఆలయ అభివృద్ధికి వినియోగించాల్సి ఉంది. ప్రతి ఏడాది ఆలయ భూములకు వేలం పాటలను నిర్వహించి పాటలలో వచ్చే ఆదాయాలను తీసుకొని వెళ్తున్నారే తప్పా ఆలయాల అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయడం లేదు. గ్రామంలోని ఈశ్వర స్వామి, చెన్నకేశవ స్వామి ఆలయాల ఎదుట ఏర్పాటుచేసిన అప్పటి ధ్వజ స్తంభాలు సైతం పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. ఆలయాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో అవి కాస్త శిథిలావస్థకు చేరుతున్నాయి. ప్రతి ఏడాది ఈ రెండు దేవాలయాలకు సంబంధించిన దాదాపు 40 ఎకరాల మాన్యం భూములకు వేలం పాటలు ద్వారా రూ 5 లక్షలనుండి 6 లక్షల రూపాయల వరకు వస్తున్నాయి. ఈ డబ్బుతో దేవాదాయ శాఖ అధికారులు రెండు దేవాలయాలను అభివృద్ధి చేయాల్సి ఉంది. అభివృద్ధి దేవుడెరుగు కనీసం దేవుళ్లకు నైవేద్యం పెట్టడానికి కూడా అవస్థలు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది నిర్వహించిన వేలంపాటల్లో గ్రామస్తులు దేవదాయ శాఖ అధికారులతో దేవాలయ మాన్యం భూములకు ఇంత ఆదాయం వస్తున్నప్పటికీ ఎందుకు ఆలయాలను అభివృద్ధి చేయడం లేదని అధికారులను గ్రామస్తులు నిలదీయడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది ఆలయాల అభివృద్ధిని చేస్తామని హామీ ఇచ్చి అధికారులు వెళ్లిపోయి ఇంతవరకు ఆలయాల వైపు కన్నెత్తి చూడని దుస్థితి గ్రామంలో ఏర్పడిందన్నారు. ఆలయాల అభివృద్ధి చేయకపోయినా పర్వాలేదు కనీసం ప్రతి ఏడాది వేలం పాటల ద్వారా వచ్చే నగదు, ఆలయాల ఖర్చులను గ్రామస్తులకు చెప్పడానికి కూడా అధికారులు ముందుకు రావడం లేదని ఆరోపిస్తున్నారు. దేవాలయ ఉన్నతాధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన రెండు దేవాలయాలను అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నేటితో ముగియనున్న ఎల్ఆర్‌యస్ (లే-అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) మేళా

**ఎల్ఆర్‌యస్ దరఖాస్తుల పెండింగ్ సమస్యలకు ప్రత్యేక పరిష్కారం**

**ఫీజు చెల్లింపులు, షార్ట్‌ఫాల్ పత్రాలు, అప్రూవల్ ప్రొసీడింగ్స్ ఒకేచోట**

**చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలి**

**నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు సూచన**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగర పరిధిలో అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ఎల్ఆర్‌యస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) కు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న ప్రజల కోసం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్ఆర్‌యస్ మేళా శనివారంతో ముగియనుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి నిర్వహించిన మేళాకు విశేష స్పందన లభించిందని పేర్కొన్నారు. 21 దరఖాస్తుదారులకు ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగిందని, తద్వారా రూ.39.63 లక్షల నగరపాలకకు ఆదాయం సమకూరినట్లు వెల్లడించారు.స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మేళా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎల్ఆర్‌యస్ దరఖాస్తులకు సంబంధించిన షార్ట్‌ఫాల్ పత్రాలు, ఫీజు ఇంటిమేషన్, చెల్లింపులు, అప్రూవల్ ప్రొసీడింగ్స్ తదితర అంశాలను ఒకేచోట పరిష్కరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకుని ఫీజు చెల్లింపులు లేదా అవసరమైన పత్రాల సమర్పణలో పెండింగ్‌లో ఉన్న వారికి ఈ మేళా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టిపిలు అందుబాటులో ఉండటంతో దరఖాస్తుదారులు అక్కడికక్కడే తమ సమస్యలను పరిష్కరించుకుని అప్రూవల్ ప్రొసీడింగ్స్ పొందవచ్చని తెలిపారు. శనివారంతో ఈ ప్రత్యేక మేళా ముగియనున్నందున ప్రజలు చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆస్తులకు పూర్తి చట్టబద్ధత కల్పించుకోవాలని కమిషనర్ కోరారు.

# మితిమీరుతున్న అంబులెన్స్ డ్రైవర్ల ఆగడాలు

**మంచిర్యాల, మే 22 పల్లె వెలుగు**



మంచిర్యాల జిల్లాలో ప్రైవేటు అంబులెన్స్ నిర్వాహకులు, డ్రైవర్ల ఆగడాలు రోజు రోజు కూ మితిమీరి పోతున్నాయి. సంపాదన కోసం ఎంతకైనా దిగజా రుతున్నారు. రోగుల ప్రాణాలు పోయినా సరే...తమ జేబులు నిం పుకోవడమే లక్ష్యంగా అందినకాడికి దండుకుంటున్నారు.(మంచిర్యాల ఐబీ ప్రాంతంలో ఉన్న ప్రైవేటు అంబులెన్స్‌లు. మంచిర్యాల జిల్లాలో ప్రైవేటు అంబులెన్స్ నిర్వాహకులు, డ్రైవర్ల ఆగడాలు రోజు రోజు కూ మితిమీరి పోతున్నాయి. సంపాదన కోసం ఎంతకైనా దిగజా రుతున్నారు. రోగుల ప్రాణాలు పోయినా సరే...తమ జేబులు నిం పుకోవడమే లక్ష్యంగా అందినకాడికి దండుకుంటున్నారు. జిల్లా కేంద్రంలో వారి ఆగడాలు మరింతగా జటిలం కాగా...అవసరమైతే భౌతిక దాడులకు కూడా వెనకాడటం లేదు. రోగి దొరికితే చా లు....రక్తం పీల్చే జలగల్లా నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు. త మను కాదని ప్రైవేటు వాహనాల్లో వెళితే అడ్డుకుంటూ వాగ్వా దానికి దిగుతున్నారు. ఈ క్రమంలో సమయాతీతం కావడం వల్ల దూర ప్రాంతాలకు రోగుల ప్రాణాల మీదకు తెస్తున్నారు. తాజాగా ఓ అంబులెన్స్ నిర్వాకం వల్ల ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన రోగి ప్రాణం మీదకు రాగా, తన గిరాకీ చెడగొట్టాడనే అక్కసుతో ఓ యువకుడిపై భౌతికదాడికి పాల్పడ్డ సంఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది.(కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన ఎం రఘు అనే వ్యక్తి తన బంధువైన సాలక్క అనే మహిళ ఆనారోగ్యంతో బాధపడు తుండగా మంచిర్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేర్పిం చాడు. వైద్యుల సూచన మేరకు కరీంనగర్‌కు తరలించే క్రమంలో ఐబీ చౌరస్తా సమీపంలో ఉన్న ఓ అంబులెన్స్ డ్రైవర్‌ను సంప్రదిం చాడు. కిరాయి అధికంగా చెప్పడంతో స్థానికంగా ఓ ప్రైవేటు ఆస్ప త్రికి తరలించాడు. అక్కడ సైతం చికిత్స అందించేందుకు నిరాక రించడంతో ఈ నెల 19న అర్ధరాత్రి తన స్నేహితుడైన ఎండీ స ల్మాన్ సహకారంతో ప్రైవేటు వాహనంలో కరీంనగర్‌కు బయ ల్దేరేందుకు సిద్ధపడ్డారు. ఇంతలో సదరు అంబులెన్స్‌ను డ్రైవ ర్ వాహనానికి అడ్డుపెట్టి వాగ్వాదానికి దిగాడు. రోగి పరిస్థితి ఆం దోళనకరంగా ఉండటంతో ఎలాగోలా కరీంనగర్‌కు వెళ్లిపోయారు. అంబులెన్స్ డ్రైవర్ నిర్వాకంతో సమయాతీతమై రోగి ఆరోగ్యం మ రింత క్షీణించినట్లు బాధితుడు తెలిపాడు.తన గిరాకీ చెడగొ ట్టాడనే నెపంతో అంబులెన్స్ డ్రైవర్ తన ఓనర్ సహాయంతో సల్మాన్‌పై మరికొందరితో కలిసి ఈ నెల 21న రాత్రి భౌతిక దాడికి పాల్పడటంతో గాయాలపాలయ్యాడు.

# టౌన్ బ్యాంకు సిబ్బంది పనితీరుపై ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆగ్రహం



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే -22**

గత పాలకుల అవినీతిపై మౌనం ఎందుకు. బ్యాంకులో పాత పద్ధతులేనా? మార్పు రావాల్సిందే. 72 ఏళ్లు పైబడిన ఆడిటర్ తురాబుద్దీన్‌ను ఇంకా ఎలా కొనసాగిస్తున్నారు. తప్పులు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టవద్దు టౌన్ బ్యాంక్ సీఈఓ, చైర్మన్, డైరెక్టర్ల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఎమ్మిగనూరు పట్టణ సహకార బ్యాంకు (టౌన్ బ్యాంకు) సిబ్బంది పనితీరుపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక టౌన్ బ్యాంకులో సీఈఓ, చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఆర్థిక పరిస్థితి, పనితీరుపై సీఈఓను అడిగి వివరాలు తెలుసుకున్నారు. 72 ఏళ్ల వయసు పైబడిన తురాబుద్దీన్ అనే వ్యక్తిని ఇప్పటికీ ఆడిటర్‌గా ఎలా కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సీఈఓను ప్రశ్నించారు. బ్యాంకులో ఇంకా పాత పద్ధతులనే కొనసాగిస్తున్నారని, మొండి బకాయిలు (ఎన్‌పీఏ) తగ్గినప్పటికీ రెవెన్యూ టర్నోవర్ పెరగకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాగైతే బ్యాంకుకు లాభాలు ఎలా వస్తాయని నిలదీశారు. బ్యాంకులో ఖాతాల సంఖ్యను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. సభ్యులకు చెల్లించాల్సిన డివిడెండ్‌ను ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు.గత పాలకుల హయాంలో బ్యాంకులో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరుగుతోందా లేదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. పాత తప్పులు చేసిన వ్యక్తులు ఇంకా బ్యాంకులోనే ఉన్నారని, వారిపై చర్యలు తీసుకోవడంలో బ్యాంకు సిబ్బంది మౌనం వహించడం వెనుక అంతరార్థం ఏమిటని నిలదీశారు. బ్యాంకు సిబ్బంది కాకుండా, మూడో వ్యక్తి (థర్డ్ పార్టీ) ప్రమేయంతో బంగారు రుణాలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నిస్తూ, తప్పులు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టవద్దని ఆదేశించారు.పేదలకు, చేనేత కార్మికులకు కాకుండా ఇతరులకు నిబంధనలకు విరుద్ధంగా రుణాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పద్మశ్రీ మాచాని సోమప్ప ఎంతో ఆశయంతో స్థాపించిన ఈ బ్యాంకును తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బ్యాంకులో ఆర్‌బీఐ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. గత పాలకులు జిపిఎ ద్వారా ఒకే ఆస్తిని మూడు భాగాలుగా చూపి నిబంధనలకు విరుద్ధంగా రుణాలు పొందినప్పటికీ, వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. బ్యాంకు సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, తప్పులు జరిగితే తక్షణమే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత త్వరలోనే డివిడెండ్ల పంపిణీ. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత, టౌన్‌బ్యాంకు సిబ్బంది మౌనం వహించడం వెనుక అంతరార్థం ఏమిటని నిలదీశారు. బ్యాంకు సిబ్బంది కాకుండా, మూడో వ్యక్తి (థర్డ్ పార్టీ) ప్రమేయంతో బంగారు రుణాలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నిస్తూ, తప్పులు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టవద్దని ఆదేశించారు.పేదలకు, చేనేత కార్మికులకు కాకుండా ఇతరులకు నిబంధనలకు విరుద్ధంగా రుణాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పద్మశ్రీ మాచాని సోమప్ప ఎంతో ఆశయంతో స్థాపించిన ఈ బ్యాంకును తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బ్యాంకులో ఆర్‌బీఐ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. గత పాలకులు జిపిఎ బ్యాంకు సిబ్బంది మౌనం వహించడం వెనుక అంతరార్థం ఏమిటని నిలదీశారు. బ్యాంకు సిబ్బంది కాకుండా, మూడో వ్యక్తి (థర్డ్ పార్టీ) ప్రమేయంతో బంగారు రుణాలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నిస్తూ, తప్పులు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టవద్దని ఆదేశించారు.పేదలకు, చేనేత కార్మికులకు కాకుండా ఇతరులకు నిబంధనలకు విరుద్ధంగా రుణాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పద్మశ్రీ మాచాని సోమప్ప ఎంతో ఆశయంతో స్థాపించిన ఈ బ్యాంకును తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బ్యాంకులో ఆర్‌బీఐ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. గత పాలకులు జిపిఎ బ్యాంకు సిబ్బంది మౌనం వహించడం వెనుక అంతరార్థం ఏమిటని నిలదీశారు. బ్యాంకు సిబ్బంది కాకుండా, మూడో వ్యక్తి (థర్డ్ పార్టీ) ప్రమేయంతో బంగారు రుణాలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నిస్తూ, తప్పులు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టవద్దని ఆదేశించారు.పేదలకు, చేనేత కార్మికులకు కాకుండా ఇతరులకు నిబంధనలకు విరుద్ధంగా రుణాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పద్మశ్రీ మాచాని సోమప్ప ఎంతో ఆశయంతో స్థాపించిన ఈ బ్యాంకును తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బ్యాంకులో ఆర్‌బీఐ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. గత పాలకులు జిపిఎ బ్యాంకు సభ్యులకు త్వరలోనే డివిడెండ్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం బ్యాంక్ లాభాల బాటలో ఉందని, చారిత్రక నేపథ్యం ఉన్న ఈ బ్యాంకును నిబంధనల ప్రకారం నడుపుతూ, చేనేత కార్మికులకు, పేదలకు చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఆర్టీసీ బస్టాండు విస్తరణ ఎప్పుడు

**ఆసిఫాబాద్, మే 22 పల్లె వెలుగు**



- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏర్పడిన తరువాత జిల్లా కేంద్రా నికి ప్రయాణికుల తాకిడి పెరగడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తుండడంతో బస్టాండులో రద్దీ పెరిగింది. కానీ ఆ మేరకు వసతులు మాత్రం కరువయ్యాయి. జిల్లాలో ఉన్న ఏకైక బస్ డిపో ఆసిఫాబాద్. జిల్లా కేంద్రంలో ఉన్న బస్టాండ్ లో రద్దికి తగినంత సదుపాయాలు లేవు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏర్పడిన తరువాత జిల్లా కేంద్రా నికి ప్రయాణికుల తాకిడి పెరగడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తుండడంతో బస్టాండులో రద్దీ పెరిగింది. కానీ ఆ మేరకు వసతులు మాత్రం కరువయ్యాయి. జిల్లాలో ఉన్న ఏకైక బస్ డిపో ఆసిఫాబాద్. జిల్లా కేంద్రంలో ఉన్న బస్టాండ్ లో రద్దికి తగినంత సదుపాయాలు లేవు. ప్రజలు తమ వ్యక్తిగత అవసరాల కోసం జిల్లా కేంద్రాన్ని సందర్శిస్తుండడం, మండలాలు, గ్రామాల నుంచి జిల్లా కేంద్రానికి తరుచు రాకపోకలు చేస్తుండడంతో బస్టాండ్‌లో రద్దీ రోజు రోజుకు పెరుగుతున్నది.. అయితే బస్టేషన్‌లో కేవలం ఐదు ప్లాట్ ఫాంలు మాత్రమే ఉండడంతో ప్రయాణికుల రద్దీ సమయాల్లో నీడ కల్పించలేని పరిస్థితి కొనసాగుతోంది. బస్టేషన్ విస్తరణ కోసం ఆర్టీసీ అధికారులు దృష్టి సారించక పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.- ఆదిలాబాద్ జిల్లా కేంద్రంగా.. గతంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంగా ఉన్నప్పుడు బెజ్జూరు, కౌటాల వంటి మారుమూల మండలాలకు చెందిన ప్రజలు తమ వ్యక్తిగత అవసరాల కోసం ఆదిలాబాద్‌కు చేరేందుకు ఆసిఫాబాద్,మంచిర్యాల మీదుగా ఆదిలాబాద్‌కు వెళ్లె వారు. అయితే ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం కావడంతో ఆదిలాబాద్‌కు రద్దీ భారీగా పడిపోయినట్లు ఆర్టీసీ సిబ్బంది చెబుతున్నారు. అదే సమయంలో ఆసిఫాబాద్‌కు క్రమంగా రద్దీ పెరుగుతున్నందున డిపో ఆదాయం కూడా పెరిగింది. .జిల్లాగా మారిన తరువాత అన్ని మండలాల నుంచి ప్రజలు ప్రభుత్వ పరమైన కార్యకలాపాల కోసం జిల్లా కేంద్రానికి ప్రజలు తరలి వస్తున్నారని చెప్పవచ్చు. మరీ ముఖ్యంగా సోమ, శని వారాల్లో రద్దీ అధికంగా ఉన్నట్లు ఆర్టీసీ సిబ్బంది మాటలను బట్టి అర్థమవుతోంది. ఆసిఫాబాద్ డిపో నుంచి ప్రతి రోజు అన్ని రూట్లలలో 81 షెడ్యూళ్ళు 89 బస్సులను అయా పట్టణాలు,గ్రామాలు, శివారు గ్రామాలకు బస్సు సర్వీసులు నడుపుతోంది. సగటున ప్రతి రోజు 33700 కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు సేవలు అందిస్తుండగా ఇందులో 30 వేల మంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ప్రతి రోజు డిపోకు రూ 18 లక్షల ఆదాయం సమకూరుతోంది. ఆదా యం ఉన్నా, ప్రయాణికుల రద్దీకి సరిపడా సౌకర్యా లు లేవని ప్రజలు వాపోతున్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సకల దేవతల స్వరూపమే గోమాత

సకల దేవతల స్వరూపమే గోమాత అని బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు అన్నారు.(చాగంటి కోటేశ్వరరావుతో టీజీ కుటుంబ సభ్యులు.సకల దేవతల స్వరూపమే గోమాత అని బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. శు క్రవారం సాయంత్రం నగరంలోని సుంకేసుల రోడ్డులో గల సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ, పీజీ కళాశాల్లో ఆయన 'గోమాత వైభ వం'పై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. హిందూ ధర్మశాస్త్రాల్లో, వేదాల్లో, భారత, రామాయణ, భాగవతాల్లో గోమాతను గొప్పగా వర్ణించారని చెప్పారు. ఒక గోవుకు ప్రదక్షిణ చేయడం ద్వారా అగ్నిహోత్రానికి ప్రదక్షిణ చేసిన ఫలితం దక్కుతుందన్నారు. సమస్త భూతములకు తల్లిలాంటిది గోవు అని, గోవు మంగళకర దేవత అని వర్ణించారు. సమస్త శుభములు ఇవ్వగలిగినది గోవు మాత్రమే అని, జీవితంలో వృద్ధిలోకి రావాలంటూ ప్రతి ఒక్కరూ ఉదయం లేవగానే గోప్రదక్షిణ విధిగా పాటించాలని సూచించారు. ప్రవచన కర్త, బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు యుగ పురుషుడు అని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. గోమా త వైభవం ప్రవచన కార్యక్రమంలో టీజీ వెం కటేశ్ దంపతులు, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గుప్తా, దంపతులు పాల్గొన్నారు. వారిని చాగంటి కోటేశ్వర రావు ఘనంగా సత్కరించారు. ముందుగా గోమాతకు పూజచేసి అనం తరం 'గోవు ప్రాధాన్యత-గోవు సేవావశ్యకత' అనే పుస్తకం ఆవిష్క రించారు. మొదటి పుస్తకాన్ని టీజీ వెంకటేశ్, భరత్‌లకు చాగంటి అందజేశారు.టీజీ వెంకటేశ్ మాట్లాడుతూ చాగంటి లాంటి గొప్ప వ్యక్తులు ఉన్నందునే మనమంతా బాగున్నామని చెప్పారు. ఆయన తమను సన్మానించడం తమ పూర్వజన్మ సుకృతమనిఅన్నారు.




# మన స్వదేశీయంలో విదేశీయానిదే విజయమా

**మే 22 పల్లె వెలుగు**

సప్తపదులు, సప్తనదులు, సప్తస్వరాలు, సప్తరుషులు.. ఇట్లా ఏడు అంకె చుట్టూ అనేక జీవిత, ఖగోళ, భౌగోళిక అంశాలను ముడిపెట్టటం మనకు కొత్తకాదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ మొదలుపెట్టిన యుద్ధంతో...సప్తపదులు, సప్తనదులు, సప్తస్వరాలు, సప్తరుషులు.. ఇట్లా ఏడు అంకె చుట్టూ అనేక జీవిత, ఖగోళ, భౌగోళిక అంశాలను ముడిపెట్టటం మనకు కొత్తకాదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ మొదలుపెట్టిన యుద్ధంతో ఏర్పడిన సంక్షోభాన్ని ఎదుర్కోటానికి ప్రజలు త్యాగాలూ, పొదుపులూ చేయాలంటూ ప్రధాని మోదీ కూడా సప్తసూత్రాలను ప్రకటించారు. దేన్నైనా సప్తసూత్రాలుగా చెబితే ప్రజలను బాగా ఆకర్షిస్తుందనే మోదీ భావించి ఉండొచ్చు. సప్తానికి మన సంస్కృతి చాలా ప్రాధాన్యతను ఇచ్చింది. అందులో సందేహం ఏమీలేదు. ఇక సంస్కృతిలో బాగా పాతుకుపోయిన భావాలను ఉపయోగించుకుని రాజకీయంగా ప్రజలను సమాయత్తం చేయటం అన్ని దేశాల్లోనూ ఉంది. ఇటీవల కాలంలో ఈ విషయంలో మోదీ ప్రదర్శించే ప్రతిభ అసాధారణమైంది! ఇందులో ఆయన దరిదాపులకు వచ్చే నేతలను ప్రపంచం మొత్తంలోనే వేళ్లమీద లెక్కపెట్టొచ్చు. ఆచారాలు, నమ్మకాలు, ఇష్టాయిష్టాల్లో ఎంతో వైవిధ్యం ఉన్న దేశంలో మంచికైనా చెడుకైనా సంస్కృతిని ఆధారం చేసుకుని జనాన్ని రాజకీయ లక్ష్యాలవైపు ఆకర్షించటం అంత సులువుకాదు. రాజకీయ లక్ష్యాలు సంకుచితమైనవైతే సంస్కృతి కూడా చివరికి అదే దారిలోకి వెళుతుంది. దీనికి ఏ దేశమూ మినహాయింపుకాదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు 40 రోజులపాటు భీకరంగా దాడులు చేశాయి. వీటిని అసాధారణలో రీతిలో తట్టుకుంటూ ఇరాన్ ప్రతిదాడులనూ చేసింది. గల్ఫ్‌దేశాల్లోని అమెరికా సైనికస్థావరాలు ఆ ప్రతిదాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయి. అమెరికాకు ఇంతకు మించిన తలవంపు ఇటీవల కాలంలో మరొకటి లేదు. కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత కూడా హోర్ముజ్ జలసంధిని అమెరికా దిగ్బంధం చేయటంతో చమురు, సహజవాయువు, ఎరువుల రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రపంచ సరఫరా వ్యవస్థే గాడితప్పింది. అయినా అయిదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే వరకూ యుద్ధప్రభావం గురించి విపులంగా ప్రధాని మోదీ ఎప్పుడూ మాట్లాడలేదు. అంతకు ముందుకూడా అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకమని బహిరంగంగా ప్రకటించనూ లేదు. యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయిపోతోందనీ దాన్ని దృష్టిలో పెట్టుకునైనా యుద్ధం ఆపాలనీ కోరలేదు. కొండెక్కిన చమురు ధరలతోనూ ఇతరత్రానూ దిగుబడుల భారం పెరిగి విదేశీ మారకద్రవ్య నిల్వలు భారీగా హరించుకుపోయే ప్రమాదం ముంచుకొస్తూ ఉండటంతో త్యాగాలు చేయాలనీ, పొదుపులు పాటించాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు. సప్తసూత్రాల్లో స్వదేశీ వస్తువులను కొనాలనే పిలుపు కూడా ప్రధానంగా ఉంది. గ్లోబలైజేషన్ తర్వాత ఈ స్వదేశీ నినాదం ఎంతమేరకు ఆచరణాత్మకమో పరిశీలిస్తే మనకు ఆశ్చర్యం కలుగుతుంది. ఏదీ విదేశీ, ఏదీ స్వదేశీ అన్న గీతలు గీయటం కూడా కష్టమైపోతోంది. మేడిన్ ఇండియా వస్తువుల లోగుట్టుని లోతుగా చూస్తే అందులోని విదేశీయత రట్టు అవుతుంది. నూటికినూరుపాళ్లూ స్వదేశీ కంపెనీ ఉత్పత్తులనే కొనాలనుకుంటే మన ఎంపిక చాలా పరిమితం అయిపోతుంది. విదేశీ మారకద్రవ్యం పొదుపు లక్ష్యంగా ఇక్కడ తయారయ్యే





వస్తువులను కొనుగోలు చేయించటమే మోదీ పిలుపు పరమార్థమైతే మనం పెద్దగా ఆలోచించాల్సిన అవసరం ఉండదు. 90శాతం మంది ప్రజలకు ఇక్కడే దొరికే వస్తువులే బోలెడు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో అచ్చంగా ఏవి స్వదేశీ అన్నవే సమస్య! మనం రోజూ వాడే వస్తువులనూ, ఉపకరణాలనూ స్వదేశీ కంపెనీలే తయారుచేయటం లేదు. అవి ఇక్కడ ఉత్పత్తి అవుతున్నా వాటిని స్వదేశీయతకూ, స్వావలంబనకూ ఉదాహరణలుగా చెప్పుకోలేం. అవన్నీ ప్రధానంగా విదేశీ కంపెనీల చేతుల్లో ఉన్నాయి. సర్ఫ్ ఎక్సెల్, లక్స్, లైఫ్‌బాయ్, క్లినిక్ ప్లస్, డవ్, క్లోజప్, బ్రూక్‌బాండ్ రెడ్‌లేబుల్, బ్రూ, హార్లిక్స్, బూస్ట్, లేస్, ట్రోపికానా, జిలెట్, హెడ్ అండ్ షోల్డర్స్, కాల్గేట్, పెప్సోడెంట్, మ్యాగీ, నెస్‌కేఫ్, కిట్‌క్యాట్, సెరెలాక్, కెల్లాగ్ కోర్న్‌ఫ్లేక్స్, కోకకోలా, థమ్సప్, పెప్సీ, కుర్కురే, వ్యాసలీన్, లాక్మే, పాండ్స్, రిన్, పియర్స్ లాంటి ఉత్పత్తులన్నీ విదేశీ బహుళజాతి సంస్థలకు అనుబంధంగా ఉన్న కంపెనీల నుంచే వస్తున్నాయి. మనం వినియోగించే వస్తువులన్నీ లెక్కలోకి తీసుకుంటే ఈ జాబితా ఇంకా పెరుగుతుంది. ఈ కంపెనీల్లో భారతీయుల పెట్టుబడులు లేవా? అంటే ఉన్నాయి. అవన్నీ చాలా వరకూ 45శాతం లోపే ఉంటాయి. కానీ విదేశాల్లోని మూల కంపెనీలకు సంబంధించిన పెట్టుబడులే అధికంగా ఉంటాయి. కీలక నిర్ణయాలన్నిటినీ అవే శాసిస్తాయి. ఐటీసీ, అమూల్, డాబర్, మ్యారికో, బ్రిటానికా, గోద్రేజ్, పార్లే లాంటి భారత కంపెనీల ఉత్పత్తులు కూడా మార్కెట్‌లో రాణిస్తున్నాయి. కానీ వీటి ఉత్పత్తుల వాటా మార్కెట్‌లో 4248శాతం మధ్యలోనే ఉంటుంది. వీటితో పోల్చితే బహుళజాతి సంస్థల అనుబంధ కంపెనీల ఉత్పత్తుల వాటా ఎక్కువ. అది 5258శాతం ఉంటుంది. నెలనెలా వాడుకునే ఈ ఉత్పత్తుల్లో భారత యాజమాన్యంలోని కంపెనీల వాటా 45శాతం ఉండటం ఊరటగా అనిపించొచ్చు. కంప్యూటర్లు, వాహనాలు, రిఫ్రిజిరేటర్లు, మొబైల్స్ దగ్గరకు వెళితే స్వదేశీ కంపెనీలు ఎక్కడో ఉంటున్నాయి. ముందుగా మొబైల్ ఫోన్ల సంగతి చూద్దాం. భారతీయుల యాజమాన్యంలో ఉన్న మొబైల్ కంపెనీలు లావా, మైక్రోమాక్స్, కార్బన్ తయారుచేసే మొబైళ్ల మార్కెట్ వాటా 23శాతం మధ్య ఊగిసలాడుతూ ఉంటుంది. మిగతావన్నీ విదేశీ కంపెనీల మొబైళ్లే. యాపిల్ ఫోన్లను ఇక్కడ తయారుచేసే కంపెనీల్లో కూడా ఫాక్స్‌కాన్‌దే (తైవాన్) ఆధిపత్యం. మన టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీ కూడా 35 శాతం వరకూ యాపిల్ ఫోన్లను తయారుచేస్తోంది. విస్ట్రన్, పెగట్రాన్ లాంటి తైవాన్ కంపెనీలో షేర్లు కొనుగోలుచేసి యాజమాన్యాన్ని పొందటంతో టాటా ఎలక్ట్రానిక్స్ ఆ పనిని సులభంగా చేయగలుగుతోంది. ఇక రిఫ్రిజిరేటర్ల పరిస్థితి చూసినా మనకు ఈ దృశ్యమే కనపడుతుంది. పది ప్రధాన బ్రాండ్లను తీసుకుంటే అందులో గోద్రేజ్, వీడియోకోన్‌లు మాత్రమే స్వదేశీ యాజమాన్యం కింద ఉన్నాయి. మిగతావన్నీ విదేశీ యాజమాన్యాలకు చెందినవే. వాటి మార్కెట్ వాటా 8090శాతం మధ్యలో ఉంటుంది. కార్ల వ్యవహారాన్ని చూసినా పరిస్థితిలో మార్పు కొద్దిగానే కనపడుతోంది. భారతీయ కంపెనీల కార్ల మార్కెట్ వాటా ఇప్పటికీ 1525 శాతం మధ్యలోనే ఉంది. 12 ప్రధాన కార్ల కంపెనీల్లో టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా మాత్రమే భారత యాజమాన్యానికి చెందినవి. విదేశీ కార్ల కంపెనీల మార్కెట్ వాటా 7585శాతం మధ్యలో ఉంటుంది. కంప్యూటర్ల తయారీలో స్వదేశీ కంపెనీల వాటా 310శాతం మధ్యలో ఉంటే విదేశీ కంపెనీలు 9097శాతం వాటాతో మార్కెట్‌ను శాసిస్తున్నాయి. ఒకప్పుడు హెచ్‌సీఎల్, జెనిత్, విప్రో కంప్యూటర్లు భారతీయ బ్రాండ్లుగా మార్కెట్‌లో బాగానే ఉండేవి. కాలక్రమంలో విదేశీ కంపెనీల ధాటికి తట్టుకోలేకపోయాయి. ఇప్పుడు ఎక్కడ చూసినా హెచ్‌పీ, డెల్, లెనోవో, యాపిల్, ఏసర్, ఏసస్ కంప్యూటర్లే మనకు కనపడతాయి. ఒకకోణం నుంచి చూస్తే ఔషధాల తయారీలో భారతీయ కంపెనీల ఆధిపత్యం కనపడుతుంది. 6575శాతం మార్కెట్ వాటాతో అగ్రభాగాన ఉన్నాయి. బహుళజాతి కంపెనీలు మిగతా వాటాను పంచుకుంటున్నాయి. జనరిక్ డ్రగ్స్‌ను, వాక్సిన్లను పెద్దఎత్తున తయారుచేయగలగటంలో భారతీయ కంపెనీలు అసాధారణ సామర్థ్యాన్ని సంపాదించాయి. ఇది దేశ అవసరాలను పెద్దఎత్తున తీర్చటంతో పాటు విదేశాలకూ చౌకగా వాటిని ఎగుమతి చేయటానికి బాగా తోడ్పడింది. అయితే మౌలిక పరిశోధనలతో, కొత్త ఫార్ములాల ఆవిష్కరణలతో, సంపూర్ణ పేటెంట్ హక్కులతో తయారుచేసే మందుల్లో భారతీయ కంపెనీలు బాగా వెనుకబడే ఉన్నాయి. కొలెస్ట్రాల్, డయాబిటీస్, రక్తపోటుకు డాక్టర్లు రాసే మందులనూ, వివిధ ఇన్ఫెక్షన్లను తగ్గించటానికి వాడే యాంటీబయాటిక్స్‌నూ పరిశీలిస్తే మనకు పరిస్థితి అర్థమవుతుంది. వీటిల్లో దాదాపుగా అన్నీ వేరే దేశాల్లో అభివృద్ధి అయినవే ఉన్నాయి. అత్యవసరంగా మనం వాడే 100 మందులను తీసుకుంటే అందులో 15 వరకూ మాత్రమే మనం సొంత పరిశోధనతో ఇక్కడ అభివృద్ధి చేసుకున్నాం. ఈ పరిణామాల కోణంలో మన ఆర్థిక వ్యవస్థను స్వదేశీ, విదేశీ అని గిరిగీసి చూసుకుంటే పరిస్థితి అంతా ఆశాజనకంగానే కనిపించదు. చాలా కీలకరంగాల్లో మన అడుగులు.. చేరాల్సిన గమ్యంతో పోల్చితే తక్కువే పడ్డాయి. సంక్షోభాలు మీద పడ్డప్పుడు మాత్రమే మన పాలకులకు అవి గుర్తుకొస్తాయి. 1990లో విదేశీ మారకద్రవ్యం చెల్లింపుల్లో సంక్షోభం ఏర్పడినప్పుడు దాన్నుంచి గట్టెక్కటానికి ఆర్థికసంస్కరణలు తీసుకొచ్చారు. అలాగే కోవిడ్ విజృంభించినప్పుడు మాస్కులూ, ఇతర వైద్య ఉపకరణాలూ దొరకని పరిస్థితుల్లో మేకిన్ ఇండియా విధానానికి పదునుపెట్టారు. ఇప్పుడు పశ్చిమాసియా యుద్ధమూ అండగా ఉంటుందనుకున్న అమెరికా తెచ్చిపెట్టిన అనేక చిక్కులతో స్వదేశీ వస్తు వినియోగానికి పిలుపునివ్వటం అవసరమైంది. విదేశీ కంపెనీలు తమ సొంత పరిశోధనలతో, తమ సొంత డిజైన్లతో, తమ సొంత సాంకేతిక పరిజ్ఞానంతో భారత్‌లో ఉత్పత్తులు తయారుచేయటం వల్ల మనకు స్వావలంబన రాదు. ఎంతగా గ్లోబలైజేషన్ విస్తృతమైనా కీలక రంగాల్లో స్వావలంబన లేకపోతే ఆర్థిక వ్యవస్థ పటిష్ఠపునాదులపై ఉన్నట్లుగా భావించలేం. మేకిన్ ఇండియా ఉత్పత్తులన్నీ నిజమైన భారతీయ బ్రాండ్లుగా ప్రపంచం గుర్తించాలంటే మన సొంత సాంకేతిక పరిజ్ఞానంతో, మన డిజైన్లతో, మన పరిశోధనల పునాదులపై అవి తయారుకావాలి. అందుకు ఎంతో హేతుబద్ధమైన దృష్టీ, వైజ్ఞానిక దృక్పథమూ ఉండాలి. మతం, కులాల పేరుతో ప్రజలను ఊగ్రూతలూగించటం తేలిక.

# కంకర తేలి ఉన్న ఎల్లారం రోడ్డు

**కంకర తేలి.. గుంతలు పడి..**

**ఆసిఫాబాద్, మే 22 పల్లె వెలుగు**

జిల్లా కేంద్రం నుంచి ఎల్లారం గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ రోడ్డు పూర్తిగా కంకర తేలి అధ్వాన్నంగా మారింది. రోడ్డు మరమ్మతు పనులు ఆలస్యం కారణం గా ప్రజలు అవస్థలు పడుతున్నారు. సదరు కాంట్రాక్టర్ పనులను సకాలంలో పూర్తి చేయకుండా వదిలేయడంతో గ్రామస్థు లు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు దెబ్బతిని ఏళ్లు గడుస్తున్నా పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించేందు కు సంబంధిత అధికారులు చొరవ చూపడం లేదు. 2 మరమ్మతులపై అధికారులకు పట్టింపు కరువు. జిల్లా కేంద్రం నుంచి ఎల్లారం గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ రోడ్డు పూర్తిగా కంకర తేలి అధ్వాన్నంగా మారింది. రోడ్డు మరమ్మతు పనులు ఆలస్యం కారణం గా ప్రజలు అవస్థలు పడుతున్నారు. సదరు కాంట్రాక్టర్ పనులను సకాలంలో పూర్తి చేయకుండా వదిలేయడంతో గ్రామస్థు లు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు దెబ్బతిని ఏళ్లు గడుస్తున్నా పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించేందు కు సంబంధిత అధికారులు చొరవ చూపడం లేదు. 2018లో రోడ్డు నిర్మాణం, మరమ్మతు లకుగాను 40 లక్షల నిధులు మంజూరు కాగా సంబంధిత కాంట్రాక్టర్ కొంత దూరం కంకర పోసి పనులను పూర్తి చేయకుండా వదిలి వేశారు. ఎల్లారం, కంచర్‌గూడ గ్రామాల ప్రజలు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రాని కి ఈ రోడ్డు మీదుగా రాకపోకలు సాగిస్తుం టారు. కంకర తేలి ఉన్న ఈ రోడ్డు పై వెళ్లాలంటే నిత్యం నరకయాతన పడుతు న్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులైతే ఎదో



ఒకచోట పడి గాయాలపాలవుతున్నారని గ్రామస్థులు వాపో తున్నారు. - రాకపోకలకు వాహనదారుల అవస్థలు.ఈ రోడ్డు దెబ్బ తినడంతో గ్రామానికి వెళ్లేందుకు తీవ్ర అవ స్థలు పడుతు న్నామని చెబుతున్నారు. ప్రతి రోజు జిల్లా కేంద్రానికి పాఠశాలలు, కళాశా లలకు వెళ్లే విద్యార్థులు ఈ రోడ్డు వెంట అతి కష్టంగా రాకపోకలు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. పనులను పూర్తి చేయాలని ప్రజలు కోరుతు న్నారు.

# జిల్లా స్థాయి సమావేశంలో గందరగోళం

ఆసిఫాబాద్‌రూరల్, మే 22 పల్లె వెలుగు


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిలో బాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా స్థాయి అధికారులతో పాటు జిల్లాలోని అన్ని పంచాయతీల సర్పంచ్‌లు, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు(కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియజేస్తున్న సర్పంచ్‌లు. వాకౌట్ చేసి నిరసన. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిలో బాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా స్థాయి అధికారులతో పాటు జిల్లాలోని అన్ని పంచాయతీల సర్పంచ్‌లు, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మొదటగా జిల్లా అధికారులు అరకొర కొద్ది సేపు మాట్లాడిన అనంతరం సర్పంచ్‌లు గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి జిల్లా స్థాయి అధికారులకు విజ్ఞప్తి చేయడానికి కూడా కనీసం సమయం ఇవ్వకో పోగా గౌరవ సర్పంచ్‌లను అవమానించే దోరణితో వ్యవహరించి మైక్ కట్ చేసి సర్పంచ్‌ల నోరు మూసే విధంగా అవమాన పరిచినందు గాను సర్పంచ్‌లు సమావేశ గది నుంచి వాకౌట్ చేసి కలెక్టట్ కార్యాలయం ఆవరణలో ఈ సందర్భంగా డబ్బా గ్రామ సర్పంచ్ సంతోష్ మాట్లాడుతూ సర్పంచ్‌లు ఎన్నికై అయిదు నెలలు పూర్తి అవుతున్నా గ్రామ పంచాయతీలో ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఏ విధంగా కూడా ఒక్క రూపాయి నిధులను గ్రామ పంచాయతీలకు జమ చేయక పోగా కేంద్ర ప్రభుత్వం జమ చేసినటువంటి పదిహేను ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌లకు టైడ్ అండ్ అటైడ్ గ్రాంట్స్ సాకుతో ఏ ఆక్టివిటీ విభాగంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో ఉంటే అందులో నుంచి బిల్లులు చేసుకోవాలని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నందుకు అదే విధంగా అయిదు నెలలు గడుస్తున్నా కనీసం సర్పంచ్‌లకు గౌరవ వేతనం కూడా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. అధికారులు సర్పంచ్‌లకు కనీస గౌరవం లేకుండా వివక్షతోవ్యవహరిస్తున్నారని వాపోయారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు మళ్లీ ఏర్పడితే రాబోయే స్థానిక సంస్థల ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో సర్పంచ్‌ల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. సర్పంచ్‌లకు న్యాయపరమైన డిమాండ్‌లను వెంటనే నెరవేర్చకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ఒక్క రూపాయి నిధులను గ్రామ పంచాయతీలకు జమ చేయక పోగా కేంద్ర ప్రభుత్వం జమ చేసినటువంటి పదిహేను ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌లకు టైడ్ అండ్ అటైడ్ గ్రాంట్స్ సాకుతో ఏ ఆక్టివిటీ విభాగంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో ఉంటే అందులో నుంచి బిల్లులు చేసుకోవాలని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నందుకు అదే విధంగా అయిదు నెలలు గడుస్తున్నా కనీసం సర్పంచ్‌లకు గౌరవ వేతనం కూడా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. అధికారులు సర్పంచ్‌లకు కనీస గౌరవం లేకుండా వివక్షతోవ్యవహరిస్తున్నారని వాపోయారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు మళ్లీ ఏర్పడితే రాబోయే స్థానిక సంస్థల ఎంపీటీసీ,



జడ్పీటీసీ ఎన్నికల్లో సర్పంచ్‌ల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. సర్పంచ్‌లకు న్యాయపరమైన డిమాండ్‌లను వెంటనే నెరవేర్చకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఒక్క రూపాయి నిధులను గ్రామ పంచాయతీలకు జమ చేయక పోగా కేంద్ర ప్రభుత్వం జమ చేసినటువంటి పదిహేను ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌లకు టైడ్ అండ్ అటైడ్ గ్రాంట్స్ సాకుతో ఏ ఆక్టివిటీ విభాగంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో ఉంటే అందులో నుంచి బిల్లులు చేసుకోవాలని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నందుకు అదే విధంగా అయిదు నెలలు గడుస్తున్నా కనీసం సర్పంచ్‌లకు గౌరవ వేతనం కూడా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. అధికారులు సర్పంచ్‌లకు కనీస గౌరవం లేకుండా వివక్షతోవ్యవహరిస్తున్నారని వాపోయారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు మళ్లీ ఏర్పడితే రాబోయే స్థానిక సంస్థల ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో సర్పంచ్‌ల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. సర్పంచ్‌లకు న్యాయపరమైన డిమాండ్‌లను వెంటనే నెరవేర్చకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఒక్క రూపాయి నిధులను గ్రామ పంచాయతీలకు జమ చేయక పోగా కేంద్ర ప్రభుత్వం జమ చేసినటువంటి పదిహేను ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌లకు టైడ్ అండ్ అటైడ్ గ్రాంట్స్ సాకుతో ఏ ఆక్టివిటీ విభాగంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో ఉంటే అందులో నుంచి బిల్లులు చేసుకోవాలని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నందుకు అదే విధంగా అయిదు నెలలు గడుస్తున్నా కనీసం సర్పంచ్‌లకు గౌరవ వేతనం కూడా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. అధికారులు సర్పంచ్‌లకు కనీస గౌరవం లేకుండా వివక్షతోవ్యవహరిస్తున్నారని వాపోయారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు మళ్లీ ఏర్పడితే రాబోయే స్థానిక సంస్థల ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో సర్పంచ్‌ల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. సర్పంచ్‌లకు న్యాయపరమైన డిమాండ్‌లను వెంటనే నెరవేర్చకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయనినిరసన కార్యక్రమంలో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల, స్వతంత్ర సర్పంచ్‌లు, మున్సిపల్ చైర్మన్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సమాచార కమిషన్ సంచలన తీర్పు

ఆర్‌టీఐ చట్టం పరిధిలోకి మతపరమైన సంస్థలు




అమరావతి, మే 22 పల్లె వెలుగు

ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. రాష్ట్రంలోని దేవాలయాలు, వక్ఫ్ సంస్థలు, మసీదులు, చర్చిలు వంటి మతపరమైన సంస్థలు సమాచార హక్కు చట్టం-2005 పరిధిలోకి వస్తాయని స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. రాష్ట్రంలోని దేవాలయాలు, వక్ఫ్ సంస్థలు, మసీదులు, చర్చిలు వంటి మతపరమైన సంస్థలు సమాచార హక్కు చట్టం-2005 పరిధిలోకి వస్తాయని స్పష్టం చేసింది. ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణ, ఆర్థిక సహాయం పొందుతున్న ఈ సంస్థలు చట్టప్రకారం కోరిన సమాచారాన్ని దరఖాస్తుదారులకు అందించడానికి కట్టుబడి ఉండాలని కమిషన్ అంది. ఈ మేరకు చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ వజ్జా శ్రీనివాసరావు నేతృత్వంలోని బెంచ్ కీలక ఆదేశాలు జారీ చేసింది. కాగా, విశాఖపట్నంకు చెందిన సమాజసేవకుడు కె.ఎస్.ఎన్. పట్నాయక్ బురుజుపేటలోని కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి సంబంధించి 2012లో నిర్వహించిన ఉత్సవాల వివరాలను కోరుతూ ఆర్‌టీఐ చట్టం కింద దరఖాస్తు చేశాడు. దేవాలయాలు సమాచార హక్కు చట్టం పరిధిలోకి రావంటూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఒక తీర్పును ఉటంకిస్తూ ఆలయ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (పీఐఓ) సమాచారం ఇచ్చేందుకు నిరాకరించాడు. దీనిపై రాష్ట్ర సమాచార కమిషన్‌ను పట్నాయక్ తాజాగా విచారణ జరిపారు. విచారణ అనంతరం తీర్పును వెలువరించారు.

# క్రమ శిక్షణారాహిత్యంతోనే ఆర్థిక ఇబ్బందులు



ఇటీవలి కాలంలో తెలంగాణ ప్రభుత్వం చెల్లింపుల ఒత్తిడిని ఎదుర్కొంటున్నది. గత అయిదారు సంవత్సరాల నుంచి పేరుకుపోయిన చెల్లింపులు సహజంగానే నూతన ప్రభుత్వంపై పెను భారంగా మారాయి... ఇటీవలి కాలంలో తెలంగాణ ప్రభుత్వం చెల్లింపుల ఒత్తిడిని ఎదుర్కొంటున్నది. గత అయిదారు సంవత్సరాల నుంచి పేరుకుపోయిన చెల్లింపులు సహజంగానే నూతన ప్రభుత్వంపై పెను భారంగా మారాయి. కాంట్రాక్టర్లు సెక్రటేరియట్ చుట్టూ చెక్కర్లు కొడుతున్నారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు పెన్షన్ బెనిఫిట్స్ చెల్లింపులకై కోర్టులను ఆశ్రయిస్తున్నారు. నూతన పీఆర్‌సీతో పాటు వాయిదాపడ్డ ఐదు డీఏలు ఇవ్వాలని ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నాయి. ప్రైవేటు ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించలేదని అవి సేవలు నిరాకరిస్తున్నాయి. గత పన్నెండేళ్ల నుంచి జరిగిన తప్పుడు విధానాల దుష్పరిణామాల ప్రభావం ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభానికి దారితీసింది. ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లు ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క తేదీలో విడుదల చేసేవారు. అత్యధిక వడ్డీ రేటుతో నీటిపారుదల, విద్యుత్తు, సంక్షేమ, సామాజిక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున బడ్జెట్, నాన్ బడ్జెట్ అప్పులు సేకరించారు. 2014లో 75 వేల కోట్ల రూపాయల అప్పుతో మొదలైన నూతన రాష్ట్రం, 2023 వరకు 6 లక్షల కోట్లు, 2026 నాటికి ఎనిమిది లక్షల కోట్ల రుణభారం మోయవలసి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సాధారణ చెల్లింపులే కాకుండా, అదనంగా 35 వేల కోట్ల రూపాయల వడ్డీతో పాటు అసలును వాయిదాలుగా చెల్లించవలసి వస్తున్నది. ఇందుకు తిరిగి అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రపంచంతో పాటు మన దేశం, రాష్ట్రం ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొంటున్నాయి. గతంలో భూముల ధరలు తారస్థాయికి చేరిన కారణంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం గత మూడేళ్ల నుంచి స్తంభించి పోయింది. రాష్ట్ర ప్రభుత్వం నమ్ముకున్న సేవా రంగాన్ని కూడా ఆర్థిక మాంద్యం కుదిపేసింది. ప్రభుత్వ రెవెన్యూ రాబడులు స్తబ్దతకు గురి అయ్యాయి. మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, పంజాబ్, హర్యానా రాష్ట్రాల వలె తెలంగాణ కూడా పారిశ్రామిక రంగంలో తగిన పురోగతి సాధించి ఉంటే ఈ దుస్థితి ఏర్పడేది కాదు. రాష్ట్రానికి ప్రణాళిక మండలి ఉన్నా అది రాజకీయ నాయకుల పునరావాసానికే పరిమితమైంది. ప్రస్తుతం ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కడానికి ఇంకా అదనపు అప్పులు చేయడం భావితరాలకు శ్రేయస్కరం కాదు. ప్రజలపై అదనపు పన్నుల భారం వేసే పరిస్థితి లేదు, గత ప్రభుత్వం వలె విచక్షణారహితంగా ప్రభుత్వ భూములు విక్రయించనూ లేదు. నిత్యం పెరిగిపోతున్న ప్రభుత్వ ఖర్చులు, వడ్డీల భారం, జీతభత్యాల చెల్లింపులు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, నెలవారీ పరిపాలన వ్యయాలు భరిస్తూ వాయిదాపడి పేరుకుపోయిన చెల్లింపుల భారం రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను కుదిపి వేస్తోంది.

# జలవిద్యుత్ కేంద్రంపై నీలినీడలు

బెజ్జూరు, మే 22 పల్లె వెలుగు

- ఏళ్లు గడుస్తున్నా కార్యరూపం దాల్చని వైనం
- కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోవాలని వినతి

బెజ్జూరు మం డలంలోని తలాయి గ్రామ సమీపంలో జలవిద్యుత్ కేంద్రం నిర్మించాలన్న ప్రతిపాదన అమలుకు నోచుకోవడం లేదు. ప్రాణహిత నదిపై జలవిద్యుత్ కేంద్రం నిర్మాణానికి నిజాం హయాంలోనే సర్వేలు జరిపి పనులు ప్రారంభించారు. అప్పట్లో పిల్లర్లు నిర్మించినా పనులు ముందుకు సాగలేదు. నిజాం ప్రభుత్వం పతనంతో పనులు నిలిచి పోయాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే జలవిద్యుత్ కేంద్రం పనులు మొదలవుతాయని భావించిన ఈ ప్రాంత ప్రజల ఆశలు ఆవిరయ్యాయి. ఉమ్మడి ప్రభుత్వ హయాంలో తలాయి జలవిద్యుత్ కేంద్రంపై పాలకులెవ్వరూ స్పందించక పోవడంతో ప్రాజెక్టు నిర్మాణం మరుగున పడ్డది. గత బీఆర్ఎస్ ప్రభు ్వం కూడా ఆ దిశగా దృష్టి సారించకపోవడంతో జలవిద్యుత్ కేంద్రంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దున గల బెజ్జూరు మండలం తలాయి గ్రామ సమీపంలో ప్రాణహిత నదిపై జలవిద్యుత్ కేంద్రం నిర్మాణానికి నిజాం ప్రభుత్వం హయాంలో చిగురించగా అది ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యం మూలంగా ఆ ప్రతిపాదన మరుగున పడింది. తెలంగాణ రాష్ట్రంగా అవతరిస్తే జలవిద్యుత్ కేంద్రం పనులు మొదలవుతాయని భావించిన ప్రజల ఆశలు గల్లంతయ్యాయి.- ప్రాణహిత నదిపై తలాయి గ్రామ సమీపంలోని ప్రాణహిత నదిపై ప్రాజెక్టు నిర్మాణం కోసం తెలంగా ణ-మహారాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ప్రాణహిత నదిపై ప్రస్తుతం మహారాష్ట్రలో ఉన్న దేవలమర్రి, తెలంగాణలోని తలాయి గ్రామాల మధ్య జలవిద్యుత్ కేంద్రం నిర్మాణానికి నిజాం ప్రభుత్వం సర్వేలు చేపట్టింది. అప్పట్లో ఈ రెండు గ్రామాలు ఒకే ప్రభుత్వ పరిధిలో ఉండేవి. ఈలోగా నిజాం ప్రభుత్వం పతనం కావడంతో తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వం



ప్రభుత్వం రెండో ధఫా సర్వేలు చేసింది. ప్రభుత్వాలు మారినా 1952నుంచి 1954వరకు దాదాపు పద్దెనిమిది నెలల పాటు సర్వే చేసినట్లు స్థానికులు తెలుపుతున్నారు. 1955లో ఇక్కడికి కొన్ని యంత్రాలు ఇతర పరికరాలను సైతం తీసుకవచ్చారు. అదే ఏడాది అక్కడ పని చేస్తున్న ఇంజనీరింగ్ అధికారుల ప్రైవేటు గుమాస్తా భార్య ప్రమాదవశాత్తు తెల్ల ఇసుక మడుగులో పడి మృతి చెందడంతో కొంత కాలం పాటు పనులు నిలిచి పోయాయి. 1956 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఆవిర్భావం జరగడంతో ఈ సర్వే ముందుకు జరగలేదు. ఈలోగా భాషాప్రాదిపదికన రాష్ట్రాలు ఏర్పడటంతో ప్రాణహిత నది రెండు రాష్ట్రాలకు సరిహద్దుగా మారింది. హైదరాబాద్ రాష్ట్రంలో కలిసి ఉన్న చంద్రాపూర్, గడ్చిరోలి జిల్లాలు మహారాష్ట్రలో కలిసి పోయాయి. దేవలమర్రి గ్రామం సైతం మహారాష్ట్రలో కలిసింది. దీంతో ఈ ప్రాజెక్టు రెండు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టుగా మారింది. 1956లో ఇక్కడికి తీసుకవచ్చిన యంత్ర సామాగ్రి సైతం వెనక్కి తీసుక వెళ్లారు. - అప్పట్లో వేసిన పిల్లర్లు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భావానికి ముందు ని జాం ప్రభుత్వం మొదటగా తలాయి వద్ద జలవి ద్యుత్ కేంద్రం ఏర్పాటుకు కసరత్తు ప్రారంభిం చిం ది. తలాయి వద్ద ప్రాణహిత నదిలో పుష్కలంగా నీరు ఉండడంతో వృథాగా పోతున్న జలవనరులను సద్వినియోగం చేసుకోవాలన్న సదుద్దేశ్యంతో నిజాం ఇక్కడ జలవిద్యుత్ కేంద్రం ఏర్పాటుకు పనులు ప్రారంభించారు. నిజాం హయాంలో ప్రాణహిత నదిలో జలవిద్యుత్ కేంద్రం నిర్మాణానికి చేపట్టిన పిల్లర్లు నేటికి దర్శనమిస్తున్నాయి. అనంతరం నిజాం ప్రభుత్వం పతనం తర్వాత కొద్ది రోజులు సర్వేలు

జరిపినా ఎలాంటి పురోగతి కనిపించలేదు. కాగా తలాయి వద్ద జలవిద్యుత్ కేంద్రం నిర్మాణం కనుమరుగై పోతున్న నేపథ్యంలో చాలా ఏళ్ల తర్వాత అప్పటి ఉమ్మడి ప్రభుత్వ హయాంలో 2007లో ఏపీ జెన్కో అధికారులు తలాయి వద్ద ప్రాణహిత నదిని సందర్శించారు. ఇక్కడ జలవి ద్యుత్ కేంద్రం 100మెగా వాట్ల విద్యుత్ సామర్థ్యం గల విద్యుత్పత్తి జరుగుతుందని అంచనా వేసిన జెన్కో అధికారులు తమకు కేవలం 25 మెగావాట్ల సామర్థ్యం వరకే తమ చేతుల్లో ఉందని వెనుతిరి గారు. దీంతో దశాబ్దాల కాలంగా ఈ ప్రాజెక్టు విషయంలో ఎవ్వరూ కూడా చొరవ చూపడం లే దు. 2009లో ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని మంత్రి తన్నీరు హరీశ్‌రావు సైతం తలాయిని సందర్శించారు. అప్పట్లో వేసిన పిల్లర్లు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భావానికి ముందు ని జాం ప్రభుత్వం మొదటగా తలాయి వద్ద జలవి ద్యుత్ కేంద్రం ఏర్పాటుకు కసరత్తు ప్రారంభిం చిం ది. తలాయి వద్ద ప్రాణహిత నదిలో పుష్కలంగా నీరు ఉండడంతో వృథాగా పోతున్న జలవనరులను సద్వినియోగం చేసుకోవాలన్న సదుద్దేశ్యంతో నిజాం ఇక్కడ జలవిద్యుత్ కేంద్రం ఏర్పాటుకు పనులు ప్రారంభించారు. నిజాం హయాంలో ప్రాణహిత నదిలో జలవిద్యుత్ కేంద్రం నిర్మాణానికి చేపట్టిన పిల్లర్లు నేటికి దర్శనమిస్తున్నాయి. అనంతరం నిజాం ప్రభుత్వం పతనం తర్వాత కొద్ది రోజులు సర్వేలు ఆ సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇక్కడ విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. కానీ ఇప్పటికీ దాని ఊసే లేకుండా పోయింది. అంతే కాకుండా ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మొత్తానికి విద్యుత్ సరిపోయే అవకాశం ఉంటుంది. ప్రస్తు తం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ ప్రాంత వాసుల్లో ఆశలు చిగురిస్తు న్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నట్లయితే ఈ ప్రాంతంలో విద్యుత్ సదు పాయం కలగడంతో పాటు ఇక్కడి వారికి ఉపాధి కలిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

# చదరంగ భీష్మ



మన దేశంలో చెస్ అనగానే విశ్వనాథన్ ఆనంద్, కోనేరు హంపి తదితర క్రీడాకారుల పేర్లు గుర్తుకు వస్తాయి. కానీ డెబ్బై ఏళ్ల క్రితమే దేశంలో చెస్‌కు బలమైన పునాదులు పడ్డాయి. ఇందుకు తెలుగువాడైన మన దేశంలో చెస్ అనగానే విశ్వనాథన్ ఆనంద్, కోనేరు హంపి తదితర క్రీడాకారుల పేర్లు గుర్తుకు వస్తాయి. కానీ డెబ్బై ఏళ్ల క్రితమే దేశంలో చెస్‌కు బలమైన పునాదులు పడ్డాయి. ఇందుకు తెలుగువాడైన దర్భా వెంకయ్య విశేష కృషి చేశారు. 1955లో తొలిసారి జాతీయ స్థాయి చెస్ పోటీలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరులో జరిగాయి. అంతకు ముందు వివిధ ప్రాంతాల్లో ప్రాంతీయ స్థాయి చెస్ పోటీలు జరిగేవి. ఏలూరులో జరిగిన జాతీయ స్థాయి చెస్ పోటీల్లో రామచంద్ర సప్రేతో పాటు దర్భా వెంకయ్య కూడా పాల్గొని విశేషంగా రాణించారు. ఇద్దరు హోరాహోరీగా తలబడి సంయుక్త విజేతలుగా నిలిచారు. అయితే రామచంద్రకు మాత్రం గుర్తింపు వచ్చింది. ఆయన జీవిత చరిత్ర ఇండియన్ చెస్ హిస్టరీ పేరుతో బయటకు వచ్చింది. తర్వాత కాలంలో వెంకయ్యకు ఇతర దేశాల్లో ఆడటానికి అవకాశం వచ్చింది. అయితే ఆర్థిక భారం కారణంగా ఆయన విదేశాలకు వెళ్లలేకపోయారు. వెంకయ్యను 'చదరంగ భీష్మ' అని కూడా పిలుస్తారు. 1950 నుంచి 1985 వరకు దేశంలో చెస్ అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారు.దేశంలో తొలితరం చెస్ క్రీడాకారుడైన వెంకయ్యకు ఎటువంటి గుర్తింపు రాకపోవడం విచారకరం. రామచంద్ర పేరుతో ఇప్పటికీ మహారాష్ట్రలో పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి. 2024లో ఆంధ్రా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరులో 62వ జాతీయ స్థాయి చెస్ పోటీలు జరిగాయి. దీన్ని పురస్కరించుకొని అసోసియేషన్ ప్రతినిధులు వెంకయ్య పేరును ప్రస్తావించారు. దర్భా వెంకయ్య తూర్పు గోదావరి జిల్లా (ప్రస్తుత కాకినాడ జిల్లా)లోని తునిలో అప్పన్నశాస్త్రి, వెంకటసుబ్బమ్మ దంపతులకు 1916 ఆగస్టు 16న జన్మించారు. ఆయన విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు. కాకినాడలోని యంఎస్ఎన్ చారిటీస్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులుగా 35ఏళ్ల పాటు పనిచేశారు. ఆయనకు బోధన అంటే చాలా ఇష్టం. బోధనకు ఆటంకం కలుగుతుందని ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి లభించినా, తిరస్కరించారు. ఖాళీ సమయంలో చెస్ ఆడేవారు. ఒకవైపు ఉపాధ్యాయ వృత్తిలో నిరంతరం బిజీగా ఉంటూనే, మరోవైపు చెస్‌లో ప్రతిభను కనబర్చేవారు. వెంకయ్య ఆధ్వర్యంలో ఏలూరు కేంద్రంగా రాష్ట్ర స్థాయిలో తొలి చెస్ సంఘం 1953లో ఏర్పడింది. వెంకయ్య అనేక మంది చెస్ ఆటగాళ్ళను ప్రోత్సహించారు. మాజీ ప్రపంచ ఛాంపియన్ గారీ కాస్పరోవ్ సైతం వెంకయ్య ప్రతిభను ప్రశంశించారు. 35 ఏళ్లు సైన్స్ టీచర్‌గా పనిచేసి 1985లో వెంకయ్య పదవీ విరమణ చేశారు. తీవ్ర అనారోగ్యంతో 1986మే 21న కాకినాడలో తుదిశ్వాస విడిచారు. చెస్ ఆడితే మేధాశక్తి పెరుగుతుందని, కాబట్టి విద్యార్థులకు తప్పనిసరిగా చెస్ నేర్పించాలని ఆయన ఎప్పుడూ అంటూ ఉండేవారు. అటువంటి మహనీయుడిని గుర్తించి, గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# విభజిత న్యాయం



తీర్పులు ఎలా ఉన్నప్పటికీ, వివిధ కేసుల విచారణ సందర్భంలో న్యాయమూర్తులు చేసే వ్యాఖ్యలు ఎంతో ఉన్నతంగా, ఆదర్శప్రాయంగా ఉంటాయి. రాజ్యాంగం, పౌరహక్కులు, జెయిలూ బెయిలూ ఇత్యాది విషయాల్లో...తీర్పులు ఎలా ఉన్నప్పటికీ, వివిధ కేసుల విచారణ సందర్భంలో న్యాయమూర్తులు చేసే వ్యాఖ్యలు ఎంతో ఉన్నతంగా, ఆదర్శప్రాయంగా ఉంటాయి. రాజ్యాంగం, పౌరహక్కులు, జెయిలూ బెయిలూ ఇత్యాది విషయాల్లో వారి వ్యాఖ్యలు మనసు పొరల్లోంచి వచ్చివుండవచ్చునేమో కానీ, తీర్పుల్లో ప్రతిఫలిస్తాయని చెప్పలేం. ఊపావంటి దుర్మార్గమైన చట్టాల విషయంలో సర్వోన్నత న్యాయమూర్తుల మాటలు సామాన్యుడిని సైతం పులకింపచేస్తాయి. కొన్ని కేసుల్లో అప్పుడప్పుడు కాస్తంత దూకుడుగా, ప్రభుత్వం వాదనలను వీటో చేస్తూ నిందితులకు బెయిల్ మంజూరు చేసినప్పుడు అంతిమంగా న్యాయం నిలుస్తోంది, గెలుస్తోందన్న సంతోషం దక్కుతూంటుంది. మే 18న సయ్యద్ ఇఫ్తికార్ అద్రాబీ కేసులో ఐదేళ్ళుగా ఏ విచారణా లేకుండా జైల్లో మగ్గిపోతున్న అతడికి 'బెయిల్ నియమం.. జైలు మినహాయింపు' అనే ప్రాథమిక న్యాయసూత్రాన్ని కోర్టు వర్తింపచేసింది. దానితోపాటుగా, దిగువకోర్టులనుంచి సర్వోన్నత న్యాయస్థానం వరకూ ఎన్నిమెట్లెక్కినా, ఎవరిని వేడుకున్నా బెయిల్ దక్కక ఆరేళ్ళుగా షర్జిల్ ఇమామ్, ఉమర్ ఖాలీద్‌కు జరిగిన అన్యాయాన్ని సైతం కోర్టు గుర్తించింది. ఈ ఏడాది తొలినెల తొలివారంలో సుప్రీంకోర్టు వారికి బెయిల్ ఇవ్వకపోవడాన్ని ఈ ఇద్దరు న్యాయమూర్తులు తప్పుబట్టడం విశేషం.అరుదుకావచ్చునేమో కానీ, గత తీర్పులను సమీక్షించుకోవడం, సరిదిద్దుకోవడం సుప్రీంకోర్టు చేయకపోలేదు. ఈ రకమైన విమర్శ విధానం న్యాయం చేకూర్చే ప్రక్రియమీదా, న్యాయవ్యవస్థలోని అస్థిరతమీదా ఆరోపణలకు తావిస్తుందన్న, ప్రజల విశ్వాసాన్ని బలహీనపరుస్తుందన్న వాదనలు లేకపోలేదు.అయితే, ఏ కారణాలచేతనైతేనేమి, ఒకసారి అన్యాయం జరిగినంత మాత్రాన అదే కొనసాగాల్సిన అవసరం లేదని, దానిని సరిదిద్ది బాధితులకు న్యాయం చేకూర్చడానికి సర్వోన్నత న్యాయస్థానం భేషజాలకు అతీతంగా సిద్ధంగా ఉంటుందన్న నమ్మకాన్ని ఈ ప్రక్రియ చేకూర్చుతుంది. నిందితుడికి న్యాయాన్ని అందించే విషయంలో తప్పిదం జరిగిందన్న ఒప్పుకోలు సంస్థాగత విశ్వసనీయతను పెంచుతుంది. బెయిల్ కాదు, జెయిలే అంటూ ఉమర్ ఖాలీద్, షర్జిల్ ఇమామ్ విషయంలో సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరిలో కఠినంగా వ్యవహరించడం హక్కుల కార్యకర్తలనుంచి న్యాయకోవిదుల వరకూ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఢిల్లీ అల్లర్ల కేసులో మిగతా ఐదుగురికీ కఠినషరతులతోనైనా బెయిల్ దక్కింది కానీ, ఈ ఇద్దరూ ఆ అల్లర్లకు ప్రధాన కారకులనీ, మార్గనిర్దేశకులన్న ప్రాసిక్యూషన్ వాదనను కోర్టు తన బెయిల్ నిరాకరణకు ఆధారంగా తీసుకుంది.

# అర్హులకే సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్

**ఆసిఫాబాద్, మే 22 పల్లె వెలుగు**

జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని అదనపు కల్టెర్ యువరాజ్ మర్మాట్ అన్నారు. కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశానికి అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, జిల్లా రెవెన్యూ అధికారి వేణు, మున్సిపల్ చైర్మన్ ఆకాష్, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి పాల్గొన్నారు.జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని అదనపు కల్టెర్ యువరాజ్ మర్మాట్ అన్నారు. కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశానికి అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, జిల్లా రెవెన్యూ అధికారి వేణు, మున్సిపల్ చైర్మన్ ఆకాష్, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందిస్తామని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రైతు భరోసా, ఇందరిమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, గృహ జ్యోతి, సన్నరకం వరి ధాన్యం క్వింటాలుకు బోనస్, చేయూత పెన్షన్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మహిళాశక్తి బ్యాంకు లికేంజీ వడ్డి లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరలు వంటి సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడం జరుగుతుందని, వచేచ నెలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అల్పాహారం కుటుంబ జీవిత బీమా, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న బోజనం, దివ్యాంగ విద్యార్థులకు వాహనాలు, పంటల మార్పిడి, సేంద్రీయ వ్యవసాయం, అయిల్ ఫాం సాగు వంటి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటన్నారు. సర్పంచ్‌లు, అధికారులు సమన్వయంతో పని చేసి పేద వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ డేవిడ్ ముఖ్యమంత్రి సందేశంను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవ శాఖ, గృహ నిర్మాణ, విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పౌర సరఫరాల శాఖ అధికారులు తమ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలపై సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఇంటింటికీ తాగునీరు. జిల్లాలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీ నుంచి కేంద్ర జలశక్తి, గృహ నిర్మాణ పట్టణ వ్యవహారాల శాఖ అధికారులు నిర్వహించిన వీసీ కార్యక్రమానికి సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్‌లో నిర్వహించి వీసీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాఏమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవ శాఖ, గృహ నిర్మాణ, విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పౌర సరఫరాల శాఖ అధికారులు తమ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలపై సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఇంటింటికీ తాగునీరు. జిల్లాలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీ నుంచి కేంద్ర జలశక్తి, గృహ నిర్మాణ పట్టణ వ్యవహారాల శాఖ అధికారులు నిర్వహించిన వీసీ కార్యక్రమానికి సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్‌లో నిర్వహించి వీసీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందించేందుకు చర్యలు ఈ కార్యక్రమంలో ఉద్యానవ శాఖ, గృహ నిర్మాణ, విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పౌర సరఫరాల శాఖ అధికారులు తమ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలపై సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఇంటింటికీ తాగునీరు. జిల్లాలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీ నుంచి కేంద్ర జలశక్తి, గృహ నిర్మాణ పట్టణ వ్యవహారాల శాఖ అధికారులు నిర్వహించిన వీసీ కార్యక్రమానికి సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్‌లో నిర్వహించి వీసీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందించేందుకు చర్యలు ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు అందించడం గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ వీసీలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దత్తారావు, జడ్పీ సీఈవో లక్ష్మినారాయణ, మిషన్ భగీరథ ఈఈ సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ప్రపంచానికి భారత్ ఇటలీ బాట

**మే 22 పల్లె వెలుగు**



భారత్‌ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలు కీలక మలుపులో నిలిచిన తరుణమిది. స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలు, భవిష్యత్తుపై సంయుక్త ఆశావహ దృక్పథం ప్రాతిపదికన ఇటీవలి కాలంలో ప్రత్యేక వ్యూహాత్మక... భారత్‌ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలు కీలక మలుపులో నిలిచిన తరుణమిది. స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలు, భవిష్యత్తుపై సంయుక్త ఆశావహ దృక్పథం ప్రాతిపదికన ఇటీవలి కాలంలో ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా అవి రూపాంతరం చెందాయి.అంతర్జాతీయ వ్యవస్థ ప్రగాఢ మార్పులకు లోనవుతున్న ప్రస్తుత సందర్భంలో అత్యున్నత రాజకీయ, సంస్థాగత స్థాయిలలో క్రమబద్ధ ఆదానప్రదానాలు రెండు దేశాల భాగస్వామ్యాన్ని నిర్దేశిస్తున్నాయి. ప్రస్తుత 21వ శతాబ్దంలో ఆయా దేశాల ఆవిష్కరణ సామర్థ్యం, ఇంధన పరివర్తన నిర్వహణ, వ్యూహాత్మక సార్వభౌమత్వ బలోపేతం తదితరాలు ప్రజా శ్రేయస్సు, జాతీయ భద్రత వంటి అంశాలపై ఆధారపడి ఉన్నాయి. ఈ విషయంలో మా ఉమ్మడి అవగాహనను రెండు దేశాల మధ్య సహకారం ప్రస్ఫుటం చేస్తోంది. ఈ దిశగా కొత్త పరస్పర పూరక బలాల ఏకీకరణ సహా ద్వైపాక్షిక బంధాన్ని మరింత పటిష్ఠంగా తీర్చిదిద్దడంపై మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాం. అంతర్జాతీయ స్థాయి సూపర్ కంప్యూటర్ల తయారీ నైపుణ్యంతో పారిశ్రామిక కూడలిగా ప్రపంచంలో ఇటలీకి ప్రముఖ స్థానం ఉంది. అదేవిధంగా 100కు పైగా యూనికార్న్ సంస్థలు సహా 2,00,000 అంకుర సంస్థలతో భారత్ శరవేగంగా ఆర్థికవృద్ధిని సాధిస్తోంది. దీంతోపాటు ఇంజనీరింగ్ ప్రతిభవిస్తృతి, ఆవిష్కరణవ్యవస్థాపనావరణ వ్యవస్థలను కలిగి ఉంది. రెండు దేశాలకుగల ఈ సామర్థ్యాల మధ్య శక్తిమంతమైన సమన్వయ సాధన లక్ష్యాన్ని మేము నిర్దేశించుకున్నాం. ఇది మా పారిశ్రామిక బలాలను పరస్పరం బలోపేతం చేసుకునే విలువల వ్యవస్థను సంయుక్తంగా సృష్టిస్తుంది. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు ఇనుమడించేందుకు ఐరోపా సమాఖ్యభారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) బాటలు వేస్తుంది. రక్షణఏరోస్పేస్, కాలుష్య రహిత సాంకేతికతలు, యంత్రాలు, ఆటోమోటివ్ విడిభాగాలు, రసాయనఔషధ, జౌళి, వ్యవసాయఆహార, పర్యాటకం సహా మరిన్ని రంగాలపై 'ఎఫ్‌టీఏ' దృష్టి సారిస్తుంది. తద్వారా 2029 నాటికి ఇటలీభారత్ మధ్య నిర్దేశిత 20 బిలియన్ యూరోల వాణిజ్య లక్ష్యాన్ని చేరడంతో సరిపెట్టకుండా దాన్ని అధిగమించాలన్నది మా ఆకాంక్ష. 'మేడ్ ఇన్ ఇటలీ' అనేది అంతర్జాతీయంగా అత్యుత్తమ నాణ్యతకు పర్యాయ పదబంధం. ఇప్పుడిది 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమ నిర్దేశిత ఉన్నత నాణ్యత లక్ష్యంతో సహజ సమన్వయం ఏర్పరుచుకుంటుంది. ఈ నేపథ్యంలో భారత్ కోసం ఉత్పాదన దిశగా ఇటలీ వ్యాపార సంస్థలలో ఆసక్తి పెరుగుతోంది. మరోవైపు ఇటలీలో భారత పరిశ్రమల సంఖ్య కూడా పెరగడం (ప్రస్తుతం రెండువైపులా వీటి సంఖ్య 1000కి పైగానే) మా సరఫరా వ్యవస్థల ఏకీకరణను బలోపేతం చేసే సానుకూల సంకేతం. మా భాగస్వామ్యానికి సాంకేతిక ఆవిష్కరణలే పునాది. కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం కంప్యూటింగ్, అత్యాధునిక తయారీ, కీలక ఖనిజాలు, డిజిటల్ సదుపాయాలు వంటి రంగాల్లో నేటి పురోగమన వేగం రాబోయే దశాబ్దాల్లో సాంకేతిక విప్లవంగా రూపుదిద్దుకోగలదు. ఈ క్రమంలో చైతన్యవంతమైన భారత ఆవిష్కరణావరణ వ్యవస్థ, అత్యంత నైపుణ్యంగల వృత్తి నిపుణుల వనరులు, ఇటలీకిగల నవనవీన పారిశ్రామిక సామర్థ్యం మేళవింపుతో పైన పేర్కొన్న రంగాలన్నిటా మా సహకారం వ్యూహాత్మకంగా రూపొందుతుంది. రెండు దేశాల్లోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థల మధ్య పెరుగుతున్న భాగస్వామ్యం ఈ పరిణామశీలతకు ఇతోధికంగా తోడ్పడుతుంది. ఇక భారత సార్వజనీన డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఇప్పటికే అనేక దేశాల్లో, ముఖ్యంగా వర్ధమాన ఆర్థిక వ్యవస్థలలో సానుకూల స్పందన లభిస్తోంది. కృత్రిమ మేధ రంగం.. మా రెండు దేశాలతోపాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇప్పటికే తనదైన ముద్ర వేసింది. ఈ ఆధునిక సాంకేతికత పురోగమనం బాధ్యతాయుతంగా, మానవాళి కేంద్రితంగా కొనసాగేలా చూడటంలో భారత్, ఇటలీ కృషి చేస్తున్నాయి. ఈ దృక్కోణంతో 'ఏఐ'ని సార్వజనీన ప్రగతికి.. ప్రత్యేకించి వర్ధమాన దేశాలకు ఒక శక్తిమంతమైన సాధనంగా మేం పరిగణిస్తున్నాం. సాంకేతికత పరిజ్ఞానాలను మానవాళి కేంద్రితంగా ఉంచేందుకు 'మానవ్' పేరిట భారత్ ఒక దార్శనిక విధానం అనుసరిస్తోంది. అదేవిధంగా మానవతావాద సంప్రదాయంలో పాదుకున్న మానవకేంద్రక 'అల్గార్‌ఎథిక్స్'ను ప్రోత్సహించడంలో ఇటలీ ముందంజ వేసింది. ఈ రెండు దృక్కోణాలు ప్రాతిపదికగా కృత్రిమ మేధ పరిజ్ఞానం సామాజిక సాధికారతను ఉత్తేజితం చేయాలన్నది మా భాగస్వామ్యం నిర్దేశించుకున్న లక్ష్యం. ఈ దిశగా భారత డిజిటల్ స్థాయిని, ఇటలీ నైతిక పారిశ్రామిక నైపుణ్యాన్ని మేళవిస్తూ సాంకేతిక పరిజ్ఞానం మానవాళి ఔన్నత్యానికి సేవలందించేలా భరోసా ఇవ్వడమే మా విధానం. డిజిటల్ సహకారం, సామర్థ్య వికాసం, పటిష్ఠ సైబర్ మౌలిక సదుపాయాల కల్పనలో ఉత్తమ విధానాల ఆదానప్రదానం ద్వారా ప్రతి దేశం 'ఏఐ'ని తీర్చిదిద్దుకోవాలన్నది మా నిశ్చితాభిప్రాయం. తదనుగుణంగా ప్రయోజనం పొందగలిగే సార్వత్రిక, విశ్వసనీయ, సమాన అవకాశాలుగల డిజిటల్ ప్రపంచ సృష్టి మా ధ్యేయం. ఇటలీ జీ7 అధ్యక్షతకు, న్యూఢిల్లీలో నిర్వహించిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్2026' సత్ఫలితాలకు మూలం ఈ సంయుక్త దృక్పథమే. కృత్రిమ మేధను మానవాళి కోసం.. మానవ మేధ సృష్టించిన ఉపకరణంగా మాత్రమే భావించాలి. అంటే ఆధునిక సాంకేతికత వ్యక్తులకు స్థానభ్రంశం కలిగించదని లేదా వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించదని, ప్రజల వాక్స్వాతంత్ర్యాన్ని లేదా ప్రజాస్వామ్య ప్రక్రియలను తారుమారు చేయదని ప్రస్ఫుటం చేయడమే. అంతరిక్ష పరిశోధన, ఉపగ్రహ సాంకేతికతలలో భారత్ ఇప్పటికే అద్భుత ప్రగతి సాధించింది. ఇంజనీరింగ్ నైపుణ్యం సాంకేతిక పరిజ్ఞానాల రూపకల్పనకు గణనీయ అవకాశాలు అందివస్తాయి.

# సోమనాథ్ ఉత్సవాల్లో నెహ్రూ ఎందుకు

మే 22 పల్లె వెలుగు



గుజరాత్‌లోని సోమనాథ్ దేవాలయం పునర్నిర్మాణం చేపట్టి ఈ నెల 11తో 75 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా మే 8 నుంచి 11 వరకు అక్కడ వివిధ వేడుకలు జరిగాయి. భారత ప్రభుత్వం ఆ ఉత్సవాల ప్రచారాన్ని...(గుజరాత్‌లోని సోమనాథ్ దేవాలయం పునర్నిర్మాణం చేపట్టి ఈ నెల 11తో 75 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా మే 8 నుంచి 11 వరకు అక్కడ వివిధ వేడుకలు జరిగాయి. భారత ప్రభుత్వం ఆ ఉత్సవాల ప్రచారాన్ని భారీ ఎత్తున చేపట్టింది. మూడు రోజుల పాటు అక్కడ జరిగే కార్యక్రమాలపై దేశవ్యాప్తంగా పత్రికల్లో, టీవీల్లో వరుస ప్రకటనలు వచ్చాయి. ఈ ప్రచారమంతా సోమనాథ్ ట్రస్ట్‌కు బదులు గవర్నమెంట్ ఆఫ్ భారత్ లేదా వివిధ విభాగాలు చేపట్టినట్లు ఆయా ప్రకటనల్లో ఉంది. దీని కోసం కోట్లలో ప్రజాధనం వెచ్చించారని తెలుస్తోంది. పత్రికా ప్రకటనల్లో ఆ గుడి విశేషాలు, భక్తుల సందడిని చూపే బదులు దేవాలయంతో పాటు ప్రధాని మోదీ చిత్రాన్ని వేశారు. ఘన చరిత్ర కలిగిన సోమనాథ్ దేవాలయం 75 ఏళ్ల ఈ సంరంభాన్ని కేంద్ర ప్రభుత్వం బీజేపీ, మోదీ ప్రచారానికి వాడుకుంటూ నెహ్రూపై మరోమారు విమర్శకు వేదికగా మలచుకుంది. నెహ్రూ హయాంలో దీని పునర్నిర్మాణం పట్ల మంత్రుల్లో విభేదాలు వచ్చిన మాట నిజమే. ఆలయ పునర్నిర్మాణం విషయంలో ప్రభుత్వ ప్రమేయాన్ని నెహ్రూ వ్యతిరేకించారు తప్ప కట్టవద్దనలేదు. ప్రభుత్వ నిధులు కేటాయించవద్దన్నారు. ఇదే మాట మహాత్మా గాంధీ కూడా అన్నట్లు రికార్డులున్నాయి. సోషలిస్టు ఆలోచనలున్న నెహ్రూ దేశంలో మత ప్రస్తావన, జాతి విభేదాలకు తావు ఉండొద్దని కోరుకున్నారు. అందుకే మతపర నిర్మాణాలకు ప్రభుత్వం, మంత్రులు దూరంగా ఉండి దేశ సమైక్యతను, లౌకికతను నిలబెట్టాలని ఆశించారు. అయితే నెహ్రూ ఆలోచనాసరళి అందరికీ నచ్చలేదు. ఆయనతో విభేదించినవారు క్రమంగా ఆయన క్యాబినెట్ నుంచి, ఆ తరవాత కాంగ్రెస్ పార్టీ నుంచి వైదొలిగారు. అలా వచ్చిన కాంగ్రెస్ చీలిక దేశ రాజకీయాల్లో పెను మార్పులకు కారణమైంది. దేశ ఉపప్రధాని హోదాలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 1947, డిసెంబర్ 12న జునాగఢ్ సంస్థానంలో పర్యటించినపుడు జరిగిన సభలో సోమనాథ్ దేవాలయం పునర్నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. అనుకోకుండా పటేల్ 1950 డిసెంబర్‌లో మరణించగా, ఆ కార్యాన్ని కేంద్రమంత్రి కేఎం మున్షీ తమ భుజాలపై వేసుకున్నారు. ఆనాడు ప్రజల, సంస్థానాధీశుల నుంచి సేకరించిన రూ.25 లక్షలతో ఈ నిర్మాణం జరిగింది. 1951లో విగ్రహ ప్రతిష్ఠాపనకు ప్రధాని నెహ్రూ రాకపోవడంతో తొలి దేశాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒక మతానికి చెందిన నిర్మాణానికి ప్రభుత్వ బాధ్యులు పాల్గొంటే తమ పాలన ఏకపక్షంగా ఉన్నట్లు ప్రజలు భావిస్తారని నెహ్రూ భావించారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం కాకున్నా ఆలయ ఆరంభోత్సవానికి సౌరాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు కేటాయించడం సక్రమం కాదు అని 1951, ఏప్రిల్ 22న మున్షీకి నెహ్రూ రాసిన లేఖలో ఉంది. అయితే నెహ్రూ ఆలోచనను ఆనాటి దేశ సమగ్రతకు సంబంధించిన అంశంగా చూడాలి. దేశంలో ఒక మతానికి చెందిన ఆలయ నిర్మాణానికి దేశ ప్రధానిగా నెహ్రూ హాజరుకాకపోవడం ఆయన పాలనాపరమైన నిర్ణయంగా భావించాలి. అలా పాల్గొనడం తన లౌకిక విధానానికి విరుద్ధమని, పైగా ప్రభుత్వ నిధులతో ఆ కార్యం జరగడం నచ్చక నెహ్రూ ముందుకు రాలేదు. ఆలయ ప్రారంభోత్సవం ప్రభుత్వ కార్యక్రమం కాదని ఆయన పార్లమెంట్‌లోను, విపక్షాలకు స్పష్టం చేశారు. ఇప్పుడు హిందూ మతానికి, దేవాలయాల దర్శనానికి మోదీ ఇచ్చే ప్రాముఖ్యం ఆయన పాలనాపర విధానమయినట్లే నెహ్రూకు కూడా ఓ విధానం ఉండేది. ఆయన తన పాలనలో మత ప్రస్తావన రావద్దనుకున్నారు. ఎవరి ఆలోచనా తీరు వారిది. అంతేకాని నెహ్రూ ఆలయ నిర్మాణాన్ని వ్యతిరేకించారు అని ప్రధాని మోదీ తన ప్రసంగంలో ప్రస్తావించడం కావాలని చేసిన అపవాదే. దేశ ప్రధాని ఒక మతానికి చెందిన దేవాలయ నిర్వహణ సంస్థకు అధ్యక్షుడిగా ఉండడం వ్యక్తిగతంగా భావించలేం. ప్రభుత్వ పదవులను వదిలేశాక ఈ పని చేస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు. సోమనాథ్ దేవాలయం శ్రీ సోమనాథ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉంటుంది. ఆ ట్రస్ట్‌కు ప్రస్తుతం ప్రధాని మోదీ చైర్మన్‌గా ఉన్నారు. 2021 జనవరి నుంచి ఆయన ఆ పదవిలో కొనసాగుతున్నారు. 2023లో ఆ పదవీకాలాన్ని ఏడాది నుంచి ఐదేళ్లకు సవరించారు. ఆ దేవాలయ ట్రస్ట్ చైర్మన్‌గా మోదీకి ప్రకటనల్లో కనబడే హోదా ఉంటే, ఆరుగురు ట్రస్టీ మెంబర్ల పేర్లయినా ప్రకటనలో ఉండాల్సింది. కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా కూడా ఆ ట్రస్ట్‌లో సభ్యులే. శ్రీ సోమనాథ్ ట్రస్ట్‌కు మోదీ చైర్మన్ అయిన నాటి నుంచి గుజరాత్ ప్రభుత్వ అభివృద్ధి నిధుల్లో సింహభాగం ఈ ఆలయ అభివృద్ధి కోసమే కేటాయిస్తున్నారని పత్రికలు రాశాయి. 2017లో గుజరాత్ ప్రభుత్వం కోరిన వెంటనే కేంద్ర పర్యాటక శాఖ రూ.262 కోట్లను ఈ దేవాలయ అభివృద్ధి కోసం మంజూరు చేసింది. వాస్తవానికి గుడుల నిర్వహణ ఖర్చు వాటి ఆదాయం లోంచే జరగాలి. సోమనాథ్ దేవాలయం 75 ఏళ్ల సంరంభ ప్రచారం కోసం కేంద్రం నిధులు కేటాయించడం గర్హనీయమే. పూర్వకాలం రాజుల పాలనలో వారి మత విశ్వాసాల మేరకు గుడుల నిర్మాణం చేపట్టారు. రాజుల సొమ్ము రాళ్లపాలు అన్నట్లుగా తాము మొక్కే దేవతలకు రాజ్యంలో వీలయినన్ని గుడులను నిర్మించి తమ భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. అదే రాచరిక సంప్రదాయాన్ని ప్రజాస్వామ్య దేశంలో బీజేపీ పునరిద్ధరిస్తోంది.

# ‘తమిళ విజయం’ మనకు ఆదర్శం

మే 22 పల్లె వెలుగు




ప్రజలు ఆలోచిస్తున్నారు కాబట్టి మార్పు మొదలవుతుంది. ఈ మాట తమిళనాడు రాజకీయాలలో నిజమైంది. అలాగే తెలుగు రాష్ట్రాల రాజకీయ పరిస్థితులకు అక్షరాలా సరిపోతుంది. ఎన్నికలయిన దాదాపుగా ప్రతిసారి అధికార మార్పిడి జరుగుతున్నది, కానీ పాలన మారడం లేదు. పార్టీలు మారుతున్నాయి, కానీ రాజకీయ సంస్కృతి మారడం లేదు. టీడీపీ, వైఎస్ఆర్‌సీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పేర్లు వేరయినా ప్రజల్లో పెరుగుతున్న భావన ఒక్కటే... అవినీతి, కుటుంబాధిపత్యం, కాంట్రాక్టర్ రాజకీయం, డబ్బు పంపిణీ, అధికార దుర్వినియోగం. ఒకప్పుడు సిద్ధాంతాల కోసం నడిచిన రాజకీయాలు ఇప్పుడు ఎన్నికల మేనేజ్‌మెంట్‌కు పరిమితమయ్యాయి. ప్రజా సమస్యల కంటే మీడియా మేనేజ్‌మెంట్, సోషల్ ఇంజనీరింగ్, డబ్బు సమీకరణ, ఓటర్లకు పంపిణీ ప్రధాన అజెండాలుగా మారాయి. ఎన్నికలప్పుడు ప్రజలను గుర్తుచేసుకునే నాయకత్వం, తర్వాత కార్పొరేట్ వర్గాలకు దగ్గరవుతోందన్న అసంతృప్తి సామాన్యుల్లో ఉంది. బీజేపీ దక్షిణాదిలో స్థిరపడేందుకు ప్రయత్నిస్తోంది. కానీ ఉత్తర భారతంలో పనిచేసిన మత రాజకీయాలు ఇక్కడ పనిచేయడం లేదు. దక్షిణ భారత సమాజం సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, భాషాభిమానం, సెక్యులర్ విలువలపై నిర్మితమైంది. ఇక్కడ ప్రజలు మత విద్వేషాల కంటే ఉద్యోగాలు, విద్య, వ్యవసాయం, ధరలు, జీవనోపాధి గురించి ఎక్కువగా ఆలోచిస్తారు. అయినా బీజేపీ ఒకవైపు ప్రాంతీయ పార్టీలతో రాజీ రాజకీయాలు చేస్తూనే, మరోవైపు మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో తెలుగు రాష్ట్రాల్లో ఒక ప్రత్యామ్నాయ రాజకీయ శక్తికి విస్తృత అవకాశం ఏర్పడుతోంది. అదే బీసీ, దళిత, ఆదివాసీ, ముస్లిం, బహుజన రాజకీయాలు. సంఖ్యలో మెజారిటీ అయిన బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు రాజకీయ అధికారంలో మాత్రం ఎందుకు మైనారిటీగా మిగిలిపోతున్నారు అనే ప్రశ్న ఇప్పుడు బలంగా వినిపిస్తోంది. తమిళనాడులో విజయ్ రాజకీయ ప్రవేశం ఈ ప్రశ్నకు ఒక కొత్త దిశ చూపించింది. రాజకీయ వారసత్వం లేకుండా, సంప్రదాయ మీడియా మద్దతు లేకుండా, డబ్బు పంచకుండా, కేవలం యువత నమ్మకంతో, క్లీన్ ఇమేజ్‌తో, సోషల్ మీడియా శక్తితో ఒక ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను నిర్మించగలిగాడు. ఆయన గెలిచింది కేవలం ఓట్లు కాదు... ప్రజల నమ్మకం, అభిమానంతో పాటు మార్పు కోసం ఎదురుచూస్తున్న యువత ఆత్మగౌరవాన్ని. ఇది తెలుగు రాష్ట్రాల బహుజన యువతకు ఒక గొప్ప సంకేతం. “మనం కూడా చేయగలం... మనం కూడా గెలవగలం” అనే నమ్మకం కలిగించే ఉదాహరణ. బహుజన ఉద్యమం కేవలం కుల సంఘాల స్థాయిలో ఆగిపోకూడదు. అది ఆత్మగౌరవ ఉద్యమంగా మారాలి. బీసీలతో మొదలైన చైతన్యం ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, యువత, మహిళలు, అట్టడుగు వర్గాలందరినీ కలుపుకుంటూ విస్తరించాలి. “ఓటు మాది... సీటు మీదా?” అనే ప్రశ్న ప్రతి గ్రామంలో వినిపించాలి. ప్రజల హృదయాలను గెలుచుకోకుండా రాజకీయాలు గెలవలేమని అనడానికి తమిళనాడు ఉదాహరణ. డబ్బుతో కొన్ని ఓట్లు కొనవచ్చు. కానీ నమ్మకాన్ని కొనలేరు. నిజంగా డబ్బే ఎన్నికలను నిర్ణయిస్తే డబ్బున్నవాళ్లే శాశ్వతంగా అధికారంలో ఉండాలి. కానీ ప్రజాస్వామ్యంలో మార్పు జరుగుతూనే ఉంది. అంటే ప్రజలు ఇంకా ఆలోచిస్తున్నారు... ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఉద్యమానికి కేవలం ఆగ్రహం సరిపోదు. సిద్ధాంతం కావాలి. సామాజిక న్యాయం, సమానత్వం, సెక్యులరిజం, ఆత్మగౌరవం ఇవే పునాదులు కావాలి. అంబేద్కర్, పూలే, పెరియార్, కాన్షీరాం వంటి మహానుభావుల ఆలోచనలు ఉద్యమానికి దిశానిర్దేశం చేయాలి. తెలంగాణలో సర్వాయి పాపన్న, చాకలి ఐలమ్మ, సమ్మక్కసారలక్క, దొడ్డి కొమరయ్య వంటి పోరాట యోధుల వారసత్వం ఉద్యమానికి బలం కావాలి. ఇప్పుడు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పూర్తిగా కార్పొరేట్ రాజకీయాల ప్రభావంలో ఉన్న కాలం. అందుకే సోషల్ మీడియానే కొత్త తరహా ఉద్యమాల ప్రధాన ఆయుధంగా మారింది. ప్రతి గ్రామంలో ప్రతి యువకుడు ఒక ప్రచారకర్త కావాలి. ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లగలిగితేనే మార్పు సాధ్యమవుతుంది. ముఖ్యంగా, బహుజన రాజకీయాలు ద్వేష రాజకీయాలు కాకూడదు. ఆగ్రహం ఉండాలి కానీ, అసభ్యత కాదు. పోరాటం ఉండాలి కానీ, విద్వేషం కాదు. గౌరవంతో కూడిన రాజకీయ భాష ప్రజలను మరింత దగ్గర చేస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. పాత రాజకీయాలపై విసుగు వచ్చింది. ఇదే సరైన సమయం. బహుజన శక్తులు గ్రామగ్రామాన తిరగాలి. ప్రతి స్థానంలో పోటీ చేయాలి. ప్రజల్లో నమ్మకం నింపాలి. అధికారాన్ని అడుక్కోవడం కాదు, సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగాలి. ఎందుకంటే బహుజన భావజాలం కేవలం ఒక రాజకీయ ప్రత్యామ్నాయం కాదు, అది సామాజిక న్యాయ భారత నిర్మాణానికి మార్గం.

# తీర్పులో సమతూకమేనా

మే 22 పల్లె వెలుగు



వీధికుక్కల బెడదను నివారించడానికి పోరాడుతున్న భారత సుప్రీంకోర్టు మంగళవారం తీర్పులో తన వైఖరిని మరింత స్పష్టంచేసింది. వీధికుక్కలు మనుషుల ప్రాణాలకు ప్రమాదకరంగా పరిణమించినప్పుడు... వీధికుక్కల బెడదను నివారించడానికి పోరాడుతున్న భారత సుప్రీంకోర్టు మంగళవారం తీర్పులో తన వైఖరిని మరింత స్పష్టంచేసింది. వీధికుక్కలు మనుషుల ప్రాణాలకు ప్రమాదకరంగా పరిణమించినప్పుడు రాజ్యం ఉదాసీనంగా ఉండటానికి వీల్లేదని, ఈ అంశాన్ని జంతు సంక్షేమంగా కాక, ప్రజల ప్రాణభద్రతకు సంబంధించినదిగా పరిగణించాలని న్యాయస్థానం స్పష్టంచేసింది. జీవించే హక్కును పరిరక్షిస్తున్న రాజ్యాంగంలోని 21వ అధికరణం ఈ అంశానికీ వర్తిస్తుందని న్యాయమూర్తులు తేల్చిచెప్పేశారు. ఈ తీర్పుమీద జంతుప్రేమికుల నుంచి విమర్శలు, అభ్యంతరాలు వస్తున్నప్పటికీ, ప్రజాభద్రతకూ, జంతుసంక్షేమానికీ సమప్రాధాన్యం ఇచ్చిందని సాధారణ ప్రజలు భావిస్తున్నారు.దేశ రాజధాని ఢిల్లీలో వీధికుక్కల దాడికి గురై ఒక చిన్నారి మరణించిన ఘటన ఆధారంగా ఒక ఆంగ్లదినపత్రికలో ప్రచురితమైన కథనం, టెలివిజన్ చానెళ్లలో జరిగిన చర్చలు సుప్రీంకోర్టు చొరవకు కారణం. జస్టిస్ పార్ధీవాలా, జస్టిస్ మహదేవన్‌తో కూడిన బెంచ్ సూమోటోగా కేసు నమోదు చేసి విచారణ ఆరంభించింది. కోర్టు చొరవతో సమాజంలోనూ ఈ అంశంపై లోతైన చర్చ జరిగింది. వీధికుక్కలను స్టెరిలైజ్ చేసి షెల్టర్లకు తరలించాలన్న తన గత ఆదేశాల విషయంలో ఎలాంటి రాజీలేదని స్పష్టంగా ప్రకటించిన ధర్మాసనం గత తీర్పును సవాలు చేసిన అప్పీళ్ళన్నిటినీ కొట్టివేసింది. దీనితోపాటుగా ప్రధానంగా మూడు అంశాలకు సంబంధించి విస్తృతమైన వివరణలను ఇవ్వడం ద్వారా శునకాల నిర్వహణ, నియంత్రణ వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రయత్నించింది. ఆస్పత్రులు, స్కూళ్ళు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, పర్యాటక కేంద్రాలు ఇత్యాది చోట్ల నుంచి తెచ్చిన వీధికుక్కలను స్టెరిలైజ్ చేసిన తరువాత షెల్టర్లకు తరలించాల్సిందే తప్ప, మళ్ళీ ఆ ప్రదేశాల్లో విడిచిపెట్టకూడదు. రేబిస్ సోకిన లేదా నయంకాని వ్యాధులున్న, దాడులు చేస్తున్న కుక్కలకు కారుణ్య మరణం తప్పదు. దీని అమలులో జంతువుల జనన నియంత్రణ నిబంధనలు, జీవకారుణ్య చట్టం విధానాలను పాటించాల్సిందేనని కోర్టు చెప్పినప్పటికీ, సదరు శునకాల గుర్తింపు నుంచి వాటికి మరణం ప్రసాదించడం వరకూ ఆచరణలో కారుణ్యం ఉంటుందా అని జంతుప్రేమికుల ప్రశ్న. అన్ని కుక్కలనూ పిచ్చికుక్కలుగా ముద్రవేసి అత్యంత నిర్దయగా ఇది అమలు జరిగే ప్రమాదం ఉన్నదని వారి ఆవేదన. వీధి కుక్కలకు జనం అన్నం పెట్టకూడదనీ, ఇందుకోసం మునిసిపాలిటీలే ప్రత్యేక కేంద్రాలు తెరవాలన్న ఆదేశం కూడా ఎంతమేరకు ఆచరణ సాధ్యమని వారి ప్రశ్న. ఈ తీర్పు నేపథ్యంలో, జిల్లాకు కనీసం ఒకటైనా పూర్తిస్థాయి కుక్కల స్టెరిలైజేషన్, వాక్సినేషన్ కేంద్రాన్ని విధిగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. తన ఆదేశాల పర్యవేక్షణను హైకోర్టులకు అప్పగించడం ద్వారా ధిక్కరణలు, ఉల్లంఘనలకు తావులేకుండా సర్వోన్నత న్యాయస్థానం ప్రయత్నించింది. షెల్టర్ల ఏర్పాటు విషయంలో ఎనిమిది వారాల్లోగా నివేదిక సమర్పించాలని కూడా కోర్టు ఆదేశించింది.మొక్కుబడిగా అమలు చేసిన కారణంగా ఉత్పన్నమైన సమస్య ఇది. తన తీర్పులను తానే సవరించుకుంటూ, కఠినంగా ఉంటూ వీధికుక్కల సమస్య పరిష్కారం కోసం కోర్టు ప్రయత్నిస్తోంది.

# ఎవరికీ సబార్డినేట్‌ని కాదు

మే 22 పల్లె వెలుగు




పశ్చాత్తాపంప్రాయశ్చిత్తం... ఈ రెండూ మనుషులకు ఎప్పుడో ఒకప్పుడు అనుభవంలోకి వస్తాయి. మనిషన్నాక ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక తప్పు చేయకుండా ఉండడు. అయితే, తప్పు చేస్తున్నామని గుర్తించి... పశ్చాత్తాపంప్రాయశ్చిత్తం... ఈ రెండూ మనుషులకు ఎప్పుడో ఒకప్పుడు అనుభవంలోకి వస్తాయి. మనిషన్నాక ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక తప్పు చేయకుండా ఉండడు. అయితే, తప్పు చేస్తున్నామని గుర్తించి అటువంటి తప్పులను మళ్లీ చేయకుండా... పశ్చాత్తాపం చెంది ప్రాయశ్చిత్తం చేసుకొనే వాళ్లు మనీషిగా నిలుస్తారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఇద్దరు రష్యన్ మహిళలతో గతంలో అక్రమ సంబంధం నెరిపారు. ఇందుకు ఆయన తర్వాత పశ్చాత్తాపం చెందారు. తన సంపదలో సింహభాగాన్ని సేవా కార్యక్రమాలకు కేటాయించి ప్రాయశ్చిత్తం చేసుకుంటున్నారు కూడా! మన దేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో తప్పులు చేసిన, చేస్తున్న రాజకీయ నాయకులు ఇందుకు భిన్నంగా బుకాయిస్తున్నారు. చేసిన తప్పు ఒప్పుకొని చెంపలేసుకోకుండా రాజకీయ ఎత్తుగడలతో రచ్చ సృష్టిస్తున్నారు. తిరుమలలో లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడటంతో ప్రారంభమైన తప్పులు ఎన్నెన్నో మలుపులు తిరుగుతున్నాయి. ఈ క్రమంలో లడ్డూనే కాదు మతాన్ని కూడా కల్తీ చేస్తున్నారు. తిరుమల లడ్డూకు కల్తీ నెయ్యి వాడటం సత్యం. ఈ తప్పునకు నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యక్షంగా కారకుడు కాకపోవచ్చు. అయితే తన హయాంలో ఆ దేవదేవుడికి అపచారం జరిగినందుకు పశ్చాత్తాపం చెంది, సారీ చెప్పి ఉంటే వివాదం అంతటితో ముగిసేది. జగన్ అండ్ కో అలా చేయకుండా ఎదురుదాడికి దిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థనూ వివాదంలోకి లాగింది. తిరుమలకు నెయ్యి సరఫరా చేసిన సంస్థలలో ఒకటైన ఇందాపూర్ డెయిరీలో హెరిటేజ్ కూడా నెయ్యి ఉత్పత్తి చేసిందని ఆరోపించారు. దీంతో హెరిటేజ్ సంస్థ షేర్ల ధర క్షీణించిందని సంబరపడుతున్నారు. హెరిటేజ్ సంస్థ ప్రైవేట్ కంపెనీ. కాకపోతే అది పబ్లిక్ లిమిటెడ్. షేర్ల ధరలు క్షీణిస్తే ఆ కంపెనీ ప్రమోటర్లకంటే ఆ కంపెనీ షేర్లు కొనుగోలు చేసిన మదుపరులే ఎక్కువగా నష్టపోతారు. ఈ మాత్రం ఇంగితం కూడా లేకుండా హెరిటేజ్‌పై దాడిని ఉధృతం చేశారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడటానికీ హెరిటేజ్‌కూ ఏమి సంబంధం? కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ఆడుకున్నందుకు క్షమాపణలు చెప్పాల్సిందిపోయి ఒక ప్రైవేట్ కంపెనీపై దాడిని కేంద్రీకరించి పైశాచిక ఆనందం పొందారు. ఈ వ్యవహారంపై శాసన మండలిలో కూడా రచ్చ జరిగింది. ఈ సందర్భంగా మతం తెర మీదకు వచ్చింది. కల్తీ నెయ్యి వ్యవహారం కారణంగా హిందువుల మనోభావాలు దెబ్బతిన్నందున వారంతా జగన్‌రెడ్డికి వ్యతిరేకమవుతారన్న భావన వైసీపీ నాయకుల్లో ఏర్పడినట్టుగా ఉంది. అంతే, కొత్తగా మతం పుచ్చుకున్నవాడికి నామాలు ఎక్కువ అన్నట్టుగా జగన్‌రెడ్డితో సహా ఆ పార్టీ నాయకులు హిందూ మతంపై అంతకు ముందులేని ప్రేమ కనబరచటం మొదలుపెట్టారు. కడపలో పునరుద్ధరించిన దేవాలయాలలో జగన్‌రెడ్డి ప్రత్యేకంగా పూజలు చేయడం చూశాం. 2019 ఎన్నికలకు ముందు కూడా స్వరూపానంద స్వామి చొరవతో జగన్‌రెడ్డి గంగా నదిలో స్నానం ఆచరించారు.జగన్‌రెడ్డి కుటుంబం నాలుగు తరాలుగా క్రైస్తవ మతాన్ని ఆచరిస్తోంది. ఇది జగన్‌రెడ్డి ముత్తాత వెంకటరెడ్డితో మొదలైంది. తాత రాజారెడ్డి, తండ్రి రాజశేఖరరెడ్డి, ఇప్పుడు జగన్‌రెడ్డి కూడా అదే మతాన్ని ఆచరిస్తున్నారు. మతం అనేది వ్యక్తిగత స్వేచ్ఛ. ఎవరైనా ఏ మతాన్నయినా స్వీకరించి ఆచరించవచ్చు. జగన్‌రెడ్డి క్రైస్తవ మతాన్ని ఆచరిస్తుంటే ఆక్షేపించవలసింది ఏమీ లేదు.

# జనసేన ఫిర్యాదు -ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై కేసు నమోదు

మే 21 పల్లె వెలుగు



ప్రొఫెసర్ నాగేశ్వర్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇంద్రపాలెం పీఎస్‌లో జనసేన కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ప్రొఫెసర్ నాగేశ్వర్‌తోపాటు సదరు టీవీ ఛానెల్ పై కేసు నమోదు చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కాకినాడ జిల్లా ఇంద్రపాలెం పీఎస్‌లో కేసు నమోదైంది. ఓ టీవీ ఛానల్ డిబేట్ షోలో పాల్గొన్న నాగేశ్వర్ జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్‌తో చంద్రబాబు టెంపరరీ ఫ్రెండ్, జగన్ లాంగ్ టర్మ్ ఫ్రెండ్ అంటూ అమిత్ షా అన్నాడని కామెంట్ చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇంద్రపాలెం పీఎస్‌లో జనసేన కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ప్రొఫెసర్ నాగేశ్వర్‌తోపాటు సదరు టీవీ ఛానెల్ పై కేసు నమోదు చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ ఇంతకీ ఏమన్నారంటే..? 'వైఎస్ జగన్‌ను అరెస్ట్ చేయాలని తమ వాళ్ల దగ్గర నుంచి ఒత్తిడి వస్తుందని పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ అమిత్ షాతో చెప్పారు. దీనికి అమిత్ షా స్పందిస్తూ.. రాజకీయాల్లో ఇన్‌స్టాంట్ ఫ్రెండ్ ఉంటాడు.. లాంగ్ టర్మ్ ఫ్రెండ్ ఉంటాడు. చంద్రబాబు ఇన్‌స్టాంట్ ఫ్రెండ్.. జగన్ లాంగ్ టర్మ్ ఫ్రెండ్. చంద్రబాబు నాయుడికి ఆయన పట్ల శత్రుత్వం ఉండొచ్చు. కానీ మనకు ఎందుకు ఉండాలి.. మీకు కూడా మంచి చెబుతున్నాను. మీకు ఆ అవసరం ఏంటీ..? లాంగ్ టర్మ్ ఫ్రెండ్ మనకు ఉపయోగపడతాడు.. మనకు 25 మంది ఎంపీలు సహకరిస్తున్నారు కదా.. మీకు కూడాఆ వైఖరి మార్చుకోండి' అని సలహా ఇచ్చారు అని అన్నారు.

# ఏపీలో పెట్రోల్,డీజిల్‌పై 31 శాతం అధిక వ్యాట్ వసూలు సిగ్గుచేటు

అమరావతి : మే 22 పల్లె వెలుగు




దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్ ,డీజిల్ పై వసూలు చేస్తున్న 31 శాతం అధిక వ్యాట్‌ను వెంటనే తగ్గించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్ ,డీజిల్ పై వసూలు చేస్తున్న 31 శాతం అధిక వ్యాట్ ను వెంటనే తగ్గించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అత్యధిక ఇంధనం ధరలు ఏపీలో ఉన్నాయని ట్విటర్ వేదికలో ఆరోపించారు. ఏపీ రోల్ మోడల్ అంటే వ్యాట్ పేరుతో జనాలను బాదడమా అంటూ ప్రశ్నించారు. లీటర్ ధర మీద అదనంగా రూ.4 గుంజడంపై నియంత్రణ ఎందుకు లేదని అన్నారు. పొదుపు చర్యలు ప్రజలకేనా.. పన్నులు తగ్గించడంలో ప్రభుత్వానికి బాధ్యత లేదా అని నిలదీశారు. అభివృద్ధిలో చివరిస్థానం, ఇంధనం ధరల్లో మొదటి స్థానం ఉన్నందుకు సిగ్గుపడాలని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 97.77 పైసలుండగా, అమరావతిలో లీటర్ పెట్రోల్ ధర 113. 62 పైసలుందని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో లీటర్ డీజిల్ ధర రూ . 93.75 పైసలుండగా ఎన్డీయేలో పెద్దన్న పాత్ర పోషించే రాష్ట్రం ఏపీలో డీజిల్ ధర రూ 101.24 పైసలుండడం దారుణమని అన్నారు. పక్కరాష్ట్రం తమిళనాడుతో పోల్చినా రూ. 10 రూపాయలు అదనంగా ఏపీలో చమురు ధరలున్నాయని విమర్శించారు. కర్ణాటకతో రూ . 7, తెలంగాణ, కేరళతో చూసినా రూ. 4 రూపాయలు ధరాభారం అధికంగా ఉందని ఆరోపించారు. అధిక వ్యాట్ , అడిషనల్ వ్యాట్ పేరుతో ఏటా ప్రజలపై పడుతున్న 10 వేల కోట్లు అదనపు భారం పడుతుందని పేర్కొన్నారు. ఆదాయం పెంపు మార్గాలని 2014 నుంచి టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు ముక్కుపిండి వసూలు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు పడే భారాన్ని మోదీ మెడలు వంచి తీసుకు రావాలని సీఎం చంద్రబాబుకు సూచించారు.

# కుబేరుడైనా, కూలీ అయినా -భార్యా పిల్లలకు భరణం చెల్లించాల్సిందే

మే 22 పల్లె వెలుగు




ఢిల్లీ హైకోర్టు తీర్పు క్రమబద్ధమైన ఆదాయ వనరు లేదన్న సాకుతో భార్య, పిల్లలకు భరణం చెల్లించే బాధ్యత నుంచి భర్త తప్పించుకోలేడని ఢిల్లీ హైకోర్టు తీర్పు చెప్పింది. కుబేరుడైనా, కూలీ అయినా.. భార్యా పిల్లలకు భరణం చెల్లించాల్సిందే.. ఢిల్లీ హైకోర్టు తీర్పు న్యూఢిల్లీ: క్రమబద్ధమైన ఆదాయ వనరు లేదన్న సాకుతో భార్య, పిల్లలకు భరణం చెల్లించే బాధ్యత నుంచి భర్త తప్పించుకోలేడని ఢిల్లీ హైకోర్టు తీర్పు చెప్పింది. తన భార్య, ఇద్దరు కుమార్తెలకు నెలకు రూ.11వేల చొప్పున భరణం చెల్లించాలంటూ ఫ్యామిలీ భారత్‌లో నిలిపేశారు. చట్టపరమైన డిమాండ్ పేరిట ఖాతాను నిలిపివేశారంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపేసిన గంటల వ్యవధిలోనే ఆ డిజిటల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఒక భర్త దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సౌరభ్ బెనర్జీ కొట్టివేశారు. తాను కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగం చేస్తున్నందున స్థిరమైన ఆదాయం లేదని, టీబీ, హృద్రోగ వ్యాధులతో బాధపడుతున్నానని, వృద్ధురాలైన తల్లిని చూసుకోవాలని, నెలవారీ రుణ బకాయిలు చెల్లించాల్సి ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. కామర్స్ గ్రాడ్యుయేట్ అయిన తన భార్యకు ఉద్యోగం చేయగల సామర్థ్యం ఉందని, తనను తాను పోషించుకోగలదని ఆయన తెలిపాడు. అయితే కుబేరుడైనా, రోజువారీ కూలీ అయినా భర్తకు తన భార్య పిల్లలకు భరణం ఇచ్చ బాధ్యత ఉంటుందని కోర్ట్ తీర్పు చెప్పింది.

# గుడివాడ ఆలయంలో కోటి రూపాయల కిరీటం మాయం

## -రంగంలోకి దిగిన దేవాదాయ శాఖ


మే 22 పల్లె వెలుగు



కృష్ణా జిల్లా గుడివాడలోని ప్రసిద్ధ శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కోటి రూపాయల విలువైన బంగారు కిరీటం మాయమైంది. ఈ వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. కిరీటాన్ని అక్రమంగా తాకట్టు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ అక్రమ తాకట్టు ఉదంతంపై దేవదాయ శాఖ ఉన్నతస్థాయి విచారణ చేపట్టింది. ఘటనపై సమాచారం అందుకున్న దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ లలిత హుటాహుటిన ఆలయానికి చేరుకుని, అర్చకుల నుంచి వివరాలు సేకరించారు. కృష్ణా జిల్లా గుడివాడలోని ప్రసిద్ధ శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కోటి రూపాయల విలువైన బంగారు కిరీటం మాయమైంది. ఈ వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. కిరీటాన్ని అక్రమంగా తాకట్టు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ అక్రమ తాకట్టు ఉదంతంపై దేవదాయ శాఖ ఉన్నతస్థాయి విచారణ చేపట్టింది. ఘటనపై సమాచారం అందుకున్న దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ లలిత హుటాహుటిన ఆలయానికి చేరుకుని, అర్చకుల నుంచి వివరాలు సేకరించారు. దేవస్థానం నిర్వహణ ట్రస్ట్ కార్యాలయం తాళాలు తెరిపించి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అయితే ముందస్తు సమాచారం ఇచ్చినప్పటికీ ట్రస్ట్ బోర్డులోని 31 మంది సభ్యుల్లో ఒక్కరు కూడా అందుబాటులోకి రాకపోవడం, ఫోన్లలో దాటవేత సమాధానాలు చెప్పడంపై లలిత తీవ్ర విస్మయంతో పాటు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ దర్యాప్తులో భాగంగా కిరీటాన్ని విరాళంగా ఇచ్చిన దాత కుటుంబసభ్యులను లలిత స్వయంగా కలిసి పూర్తి వివరాలు సేకరించారు. ప్రస్తుతం ఈ ఆలయ కమిటీ దేవదాయ శాఖ అధికార పరిధిలో లేకపోవడంవల్ల నేరుగా తక్షణ చర్యలు తీసుకోలేకపోతున్నామని చెప్పారు. రికార్డులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తదుపరి అడుగు వేస్తామని లలిత స్పష్టంచేశారు. మధ్యాహ్నం లోపు ఉన్నతాధికారులకు ప్రాథమిక నివేదిక సమర్పించాల్సి ఉండటంతో లలిత ఆలయంలోనే ఉండి విచారణను ముమ్మరం చేశారు. మరోవైపు దేవుడి కిరీటాన్ని తాకట్టు పెట్టుకున్న సదరు బంగారు కొట్టు వ్యాపారి ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, తన ఖాతాకు తాకట్టు పెట్టిన డబ్బులు తిరిగి జమచేస్తేనే ఊరికి వస్తానని అతను ట్రస్ట్ బోర్డుకు సమాచారం పంపినట్లు తెలుస్తోంది.

# దేశంలో కాక్రోచ్ ప్రకంపనలు

హైదరాబాద్, మే 22 (స్పెషల్ టాస్క్ బ్యూరో,




నిరుద్యోగులను బొద్దింకలతో పోల్చుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యల కారణంగా పుట్టుకొచ్చిన వ్యంగ్య రాజకీయ పార్టీ 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) దేశంలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. 5 రోజుల్లో ఇన్‌స్టాగ్రామ్‌లో 1.6 కోట్ల మంది ఫాలోవర్లు(జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ ఖాతాల్ని దాటేసి ఎంతో ముందుకు లీగల్ డిమాండ్ పేరిట సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపివేత. 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' పేరిట వెంటనే కొత్త ఖాతా షురూ.. సీజేపీపై హక్కులను కోరుతూ 3 ట్రేడ్‌మార్క్ దరఖాస్తులు. నిరుద్యోగులను బొద్దింకలతో పోల్చుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యల కారణంగా పుట్టుకొచ్చిన వ్యంగ్య రాజకీయ పార్టీ 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) దేశంలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. గత శనివారం ప్రారంభమైన ఈ పార్టీ పేజీలను సోషల్ మీడియాలో ఫాలో అయ్యే నెటిజన్ల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్నది. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రస్తుతం ఈ పార్టీని 1.6 కోట్ల మంది ఫాలో అవుతున్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నట్టు చెప్పుకొనే జాతీయ పార్టీలకు కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో ఇంతమంది ఫాలోవర్లు లేకపోవడం గమనార్హం. 141 ఏండ్ల కిందట ఏర్పడిన కాంగ్రెస్ పార్టీకి ఇన్‌స్టాలో 1.33 కోట్ల మంది ఫాలోవర్లు ఉండగా, 46 ఏండ్ల కిందట ఏర్పడిన బీజేపీకి 88 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. అయితే, ప్రారంభించిన ఐదు రోజుల్లోనే సీజేపీ ఇన్‌స్టా పేజీకి 1.6 కోట్ల మంది ఫాలోవర్లు రావడం గమనార్హం. కాక్రోచ్ ఈజ్ బ్యాక్. సోషల్‌మీడియాలో సంచలనాలను సృష్టిస్తున్న సీజేపీ ఎక్స్ ఖాతాను భారత్‌లో నిలిపేశారు. చట్టపరమైన డిమాండ్ పేరిట ఖాతాను నిలిపివేశారంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపేసిన గంటల వ్యవధిలోనే ఆ డిజిటల్ అవుట్‌ఫిట్ నుంచి కొత్త ఖాతా క్రియేట్ అయ్యింది. 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' పేరిట ప్రారంభమైన ఈ ఖాతాను నిమిషాల వ్యవధిలో వేలాది మంది ఫాలో కావడం గమనార్హం. 'నిన్న మా ఎక్స్ ఖాతాను హ్యాక్ చేసే ప్రయత్నాలు జరిగాయి. ఇప్పుడు ఖాతాను నిలిపేశారు. ఇలాంటిది ఏదో ఒకటి జరుగుతుందని మేము ముందే ఊహించాం. అందుకే, 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' అనే ఖాతాతో మా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాం. ప్రస్తుత పరిణామాలను న్యాయపరంగా పరిష్కరించుకొంటాం' అని అభిజీత్ వెల్లడించారు. ట్రేడ్ మార్క్ దరఖాస్తులు.. సీజేపీ పేరుపై హక్కులను కోరుతూ మూడు వేర్వేరు ట్రేడ్‌మార్క్ దరఖాస్తులు దాఖలయ్యాయి. అయితే, చట్టపరమైన డిమాండ్ పేరిట ఖాతాను నిలిపివేశారంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపేసిన గంటల వ్యవధిలోనే ఆ డిజిటల్ అవుట్‌ఫిట్ నుంచి కొత్త ఖాతా క్రియేట్ అయ్యింది. 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' పేరిట ప్రారంభమైన ఈ ఖాతాను నిమిషాల వ్యవధిలో వేలాది మంది ఫాలో కావడం గమనార్హం. 'నిన్న మా ఎక్స్ ఖాతాను హ్యాక్ చేసే ప్రయత్నాలు జరిగాయి. ఇప్పుడు ఖాతాను నిలిపేశారు. ఇలాంటిది ఏదో ఒకటి జరుగుతుందని మేము ముందే ఊహించాం. అందుకే, 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' అనే ఖాతాతో మా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాం. ప్రస్తుత పరిణామాలను న్యాయపరంగా పరిష్కరించుకొంటాం' అని అభిజీత్ వెల్లడించారు. ట్రేడ్ మార్క్ దరఖాస్తులు.. సీజేపీ పేరుపై హక్కులను కోరుతూ చట్టపరమైన డిమాండ్ పేరిట ఖాతాను నిలిపివేశారంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపేసిన గంటల వ్యవధిలోనే ఆ డిజిటల్ అవుట్‌ఫిట్ నుంచి కొత్త ఖాతా క్రియేట్ అయ్యింది. 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' పేరిట ప్రారంభమైన ఈ ఖాతాను నిమిషాల వ్యవధిలో వేలాది మంది ఫాలో కావడం గమనార్హం. 'నిన్న మా ఎక్స్ ఖాతాను హ్యాక్ చేసే ప్రయత్నాలు జరిగాయి. ఇప్పుడు ఖాతాను నిలిపేశారు. ఇలాంటిది ఏదో ఒకటి జరుగుతుందని మేము ముందే ఊహించాం. అందుకే, 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' అనే ఖాతాతో మా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాం. ప్రస్తుత పరిణామాలను న్యాయపరంగా పరిష్కరించుకొంటాం' అని అభిజీత్ వెల్లడించారు. భారత్‌లో నిలిపేశారు. చట్టపరమైన డిమాండ్ పేరిట ఖాతాను నిలిపివేశారంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపేసిన గంటల వ్యవధిలోనే ఆ డిజిటల్ ట్రేడ్ మార్క్ దరఖాస్తులు.. సీజేపీ పేరుపై హక్కులను కోరుతూ సీజేపీని స్థాపించిన అభిజీత్ కాకుండా వేర్వేరు వ్యక్తులు ఈ దరఖాస్తులను దాఖలు చేయడం గమనార్హం. ఇలాంటిది ఏదో ఒకటి కొనసాగిస్తున్నాం. ప్రస్తుత పరిణామాలను న్యాయపరంగా పరిష్కరించుకొంటాం' అని అభిజీత్ వెల్లడించారు. ట్రేడ్ మార్క్ దరఖాస్తులు.. సీజేపీ పేరుపై హక్కులను కోరుతూ చట్టపరమైన డిమాండ్ పేరిట ఖాతాను నిలిపివేశారంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపేసిన గంటల అజీమ్ అడంభాయ్ జామ్, అఖండ్ స్వరూప్ అనే వ్యక్తులతో పాటు కాక్రోచ్ జనతా పార్టీ అనే సమాచారం.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com